# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్        ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 08
సంచిక : 3

## నేపథ్యం:
## సద్గురు సుబ్బరామయ్య సార్ తో భక్తుల అనుభవాలు - III

శ్రావణ పౌర్ణమి
Sept 18, 2024


| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | **కోరికలన్నీ సిద్ధించును గురుకృప కలిగినా!**<br>**శ్రీ సుబ్బరామయ్య సార్ సద్గురు కృప కలగటానికి చేయవలసిన పనులు ముఖ్యముగా సమయాన్ని భగవంతునికి అర్పించటానికి ఏమి చేయాలో వివరించారు.** |


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తస్వామి

## శ్రీ సుబ్బరామయ్య సార్ గురుస్తుతి అనే గ్రంథంలో శ్రీ వెంకయ్య స్వామిని స్తుతిస్తూ చేసిన ప్రార్థన

అనంత కరుణతో మీరొసంగిన కృపయంతయున్ అడవిగాచిన వెన్నెలజేసితిన్ బూడిదబోసిన పన్నీరు జేసితిన్
నేడు ననుగాచి బ్రోవకయున్న దిక్కెవ్వరో దయానిధే!

నీ అంకిత భక్తులెందరికో అరిషడ్వర్గంబుల్ ప్రోదోలినావే
పోలిరెడ్డిని బ్రోచినావు రోశిరెడ్డిని రక్షించినావు
తులసమ్మ, వక్కెమ్మ, నరసమ్మలన్ గాచి రక్షించినావు

వారి కఠోర నియమపాలనయున్
సేవానిరతియున్, ప్రభు భక్తియున్
ఇసుమంత నా కనుగ్రహించి బ్రోవవే వరదా

నిర్ధనత్వము లేకుండుటే నా నేరమైన
నను నిర్ధనున్ చేసి బ్రోవుమా ప్రభో

కోరను నేను భోగభాగ్యముల్
సిరిసంపదల్ కోరను
అణిమాది అష్టసిద్ధులన్ కోరను
మీ దివ్య కరావలంబనమొసంగి
ఈ మాయన్ దాటించుమా దయానిధే



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

ఈ అహంకారమత్తగజంబును ప్రోద్రోలుమయ్యా
ఈ చాపల్యంబులు పరిహరించుమా ప్రభో
ఈషణ త్రయంబునే వదలలేను
అరిషడ్వర్గంబులు అష్టమదంబులు వీడలేను
నిరంతరము నా బాధల్ చూచి ఆనందించుట ధర్మమా ధర్మమూర్తే

కాలమంతయున్ వ్యర్ధము చేసితిన్ కాటికి కాళ్ళు చాపితిన్
నేడో రేపో మీ సన్నిధి వీడుట తధ్యమే గదా
నేడు నను బ్రోచి కావకయున్న దిక్కెవ్వరో దయానిధే.

నా ప్రార్ధన లేకయే మీ పాదముల చెంత కీడ్చి
నను దౌర్భాగ్యుని చేయుట ధర్మమా ధర్మమూర్తే
ఇట్టి దుర్గుణ రాసిని ఏల సృజించితివో ఈ భువిన్
సృజించితివేపో నా ప్రార్ధన లేకయే
మీ పాదముల చెంత కేల ఈడ్చితివో ప్రభో

సర్వము తెలియునటుంచు గర్వమే గానీ
ఆచరణ శూన్యుండనైతినో ప్రభూ

మీ దివ్య కరావలంబన మొసంగి
మీకు ప్రీతి పూర్వకంబుగా నడుచుకొను భాగ్యం భియ్యవే వరదా

ఈ వాచా శూరత్వము మాన్పి క్రియా శూరత్వ

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

మిసుమంత అనుగ్రహించుమా ప్రభో

కామాంధుడనై కన్ను గానక నేటికిన్
చేయరాని దుష్కృత్యముల్ చేయుచునుంటినయ్యా
ఈ కామాంధ తన్ పరిహరించుమా ప్రభో

ఆశబోయిన సర్వము బోవునంటిరే
ఈ ఆశను వదలించ నా తరమా ప్రభో

## విషయ సూచిక


| | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | ధర్మాచరణ | 5 |
| 2 | సద్గురు అనుగ్రహం | 36 |
| 3 | నిత్య సత్యులు శ్రీ సార్ | 50 |



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాష్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి





# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్

# ధర్మాచరణ

**సద్ధర్మ సంరక్షకాయ నమః**


శివశంకరయ్య గూడూరులో ఉద్యోగం చేసేటప్పుడు అతనికి ఒకసారి ఆత్మకూరులో ఒక ఇంటర్ కాలేజీలో ఎగ్జామ్స్ ఇన్విజిలేషన్ డ్యూటీ పడింది. అతను చూస్తుండగానే కాలేజీ అడ్మినిస్ట్రేషన్ పుస్తకాలు తెచ్చి కాఫీ కొట్టించమని, వారికి బెస్ట్ మార్క్స్ వచ్చేలా చేయమని force చేశారు. వాళ్ళు అతని కాలేజీ ప్రిన్సిపాల్ కు కూడా చెప్పి ఆయనతో శివ శంకరయ్యకు చెప్పించారు. అలా చేయటం తన వల్ల వీలుకాదని, స్టూడెంట్స్ ల్యాబ్ చేసి వ్రాయగలిగిన అంత వ్రాయడమే అని శివశంకరయ్య చెప్పాడు. కాలేజీ వాళ్లు ఎక్కువ ఇచ్చే డబ్బులు ఇవ్వము అన్నా, మరి ఏం చెప్పినా వినకపోవడంతో రూమ్ లో కొట్టడానికి రెడీ అయినట్లు స్టూడెంట్స్ అరవటం మొదలు పెట్టారు. శివశంకరయ్య ధైర్యంగా ఎదురు నిలబడేటప్పటికీ వాళ్ళు కాళ్ల బేరానికి వచ్చారు. అతను తన డ్యూటీ మేరకు చేసి వచ్చేసాడు. తర్వాత ఈ విషయం శ్రీ సార్ కు చెబితే **"నీవు అలాగే ధర్మానికి అంటి పెట్టుకొని ఉండు.**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**నువ్వు ఎక్కడ ఉన్నా స్వామి రక్షణగా ఉంటారు"** అని సార్ చెప్పారు. **ధర్మాచరణ చేయగల శక్తి శ్రీ సార్ సాంగత్య ప్రభావమే, ప్రసాదమే** అని శంకరయ్య చెపుతాడు.


శ్రీ సాయి మాస్టర్ నిలయం లో గ్రౌండ్ ఫ్లోర్ లో ఆడవాళ్లకు, మొదటి అంతస్తులో మగవాళ్లకు అని కేటాయించారు. భక్తులు అలానే మెలిగేవారు. శివ శంకరయ్య కొన్నాళ్ళ పాటు సాయి మాస్టర్ నిలయంలో తన అన్న శివరత్నంతో పాటు ఉండేవాడు. ఒకరోజు రాత్రి శ్రీ సార్ ఉన్నట్లుండి చెకింగ్ కు వచ్చారు. అచట ఒకళ్ళిద్దరు మగవాళ్ళు క్రింద రూమ్ లో ఉంటే వారిని విపరీతంగా తిడుతున్నారు. సార్ అంత గట్టిగా తిట్టడం అతనెప్పుడూ చూడలేదు. అందువల్ల అతను ఆశ్చర్యపోయాడు. ఆ మగవాళ్లు వెళ్లిపోయారు. శివ శంకరయ్య “సార్ ఎందుకు ఇంతలా తిడుతున్నారు?” అని మనస్సులో అనుకున్నాడు. మరురోజు అతను సార్ వాళ్ళ ఇంటికి వెళ్ళినప్పుడు, సార్ నవ్వుతూ శివ శంకరయ్యతో "నిన్న నేను అంత అలా ఎందుకు తిడుతున్నాను, అనుకున్నావా? వాళ్ళు త్రాగి వచ్చి క్రింది ఆడవాళ్లు ఉండే రూములో పడుకుని, వాళ్లను డిస్టర్బ్ చేస్తున్నారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్గాస్వామి

అందుకు తిట్టవలసి వచ్చింది" అన్నారు. అతని మనస్సులో ఉన్న సందేహానికి శ్రీ సార్ అతడు అడుగకనే చెప్పటం వలన ఆయన సర్వజ్ఞత్వం ఎరుకపడింది.

ఒకరోజు ఆఫీస్ లో తెల్ల కాగితాలు వేణుగోపాల్ గారు తమ స్వంత పనికి ఉపయోగించుకోవాలనుకున్నారు. ఆ రోజే శ్రీ సుబ్బరామయ్యగారి నుండి లెటర్ వచ్చింది. దాంట్లో ద్రోహం, రాజద్రోహం (నమ్మక ద్రోహం) గురించి ప్రస్తావించటం వల్ల వేణుగోపాల్ గారు ఆఫీస్ లో తెల్ల కాగితాలు ఉపయోగించకుండా చేసారు. **సార్ ఏమరుపాటు లేకుండా వేణుగోపాల్ గారిని గమనిస్తూ ఆయన తప్పు చేయబోయే విషయం ముందుగానే తెలిసి, ఉత్తరం వ్రాసి ఆయన ప్రవర్తనను సరిదిద్దారు. ఇది సమర్ధ సద్గురువు తప్ప మరి ఎవరు చేయగలరు.**


సార్ వ్రాసిన **శ్రీ అవధూత బోధామృతం** లక్ష్మి గారికి, దమ్మపేట సత్సంగంలో వారికి మార్గదర్శకమైంది. దానిలో శ్రీ స్వామివారు కార్యదీక్ష (పని అయితేనే గంజి ముట్టాలని) ఎంత శ్రద్ధగా చేసారో అనే స్వామి ఆచరణ, దమ్మపేట సత్సంగ సభ్యులందరికీ శ్రద్ధగా మహనీయుల చరిత్ర పారాయణ చేయాలనిపించేది. **"ఎంత పడితే అంత, ఎక్కడ పడితే అక్కడ,**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**ఎవరు పెడితే అది తినటం కూడదు"** అని ఆ గ్రంధంలో వివరించిన స్వామి బోధలు లక్ష్మిగారికి  హృదయగతమవుతూ ఆ గ్రంధాన్ని మరలా మరలా మననం చేసుకునేవారు. ఆ పుస్తకం ద్వారా సత్సంగం చేసేవారు. **తీసుకోవలసిన జాగ్రత్తలు, అది సజావుగా జరుగుటకు అవసరమైన మార్పులు చిత్రంగా, శ్రీ సార్ లెటర్ల ద్వారా సరైన సమయానికి అవ్యక్తంగా లక్ష్మిగారికి అందేవి.**


ఒక సమయంలో సత్సంగంపై దమ్మపేట ఊళ్ళో వాళ్ళకే గాక, చుట్టుప్రక్కల ఎన్నో ఊళ్ళ వారికీ శ్రద్ధ కలిగి లక్ష్మిగారిని వారి గ్రామాలకు సత్సంగం కోసం తీసుకు వెళ్ళేవారు. అలాంటి సమయంలో లక్ష్మిగారు అక్కడే భోజనం చేస్తుండేవారు. అంతేగాక అక్కడి భక్తులు కృతజ్ఞత కొద్దీ లక్ష్మి గారికి ఇచ్చిన ప్రసాదాలు తమ పిల్లలకు ఇవ్వడం, జాకెట్ గుడ్డలలాంటివి ఏమి చేయాలో తోచక తెచ్చి ఇంట్లో ఉంచేవారు. ఆ సందర్భంలో అనుకోకుండా సార్ వద్ద నుండి ఒక లెటర్ వచ్చింది. దాంట్లో "రాజద్రోహం అంటే రాజు లేదా గురువు యొక్క సేవకులు, భక్తులు అయిన వారి సొమ్మును మనం స్వీకరించటం, దానితో మనం అన్ని రూపాలలోని గురువుకు ఎంతో ఋణపడతామని ప్రస్తావిస్తూ గుజరాత్ లో వుండే వేణుగోపాల్ గారికి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఉద్యోగ ధర్మం గురించి వ్రాస్తూ చిత్రంగా ఎందుకో మీకు పంపాలనిపించి పంపానని" వ్రాసారు. అప్పటి ఆమె పరిస్థితికి అది స్వామి సందేశం అనిపించింది. అప్పటి నుండీ లక్ష్మిగారు ఎచ్చటకు వెళ్ళినా ఏమీ స్వీకరించేవారు కాదు. ఇదివరలో ఇతరులు యిచ్చిన (ఇంట్లో ఉన్న) ఎన్నో జాకెట్ గుడ్డలు మొ|| పేదలకు పంచేసారు, ఊళ్ళో వాళ్ళు సైతం ఇచ్చే ఎన్నో పళ్ళు (మామిడిపళ్ళు) మొ|| కూడా లక్ష్మిగారు తమ పిల్లలకు కాకుండా ఆకలితో ఉండే జీవులకు, బిచ్చగాళ్లకు సాయినాధుని రూపాలుగా భావించి ఇచ్చేవారు. **"సత్సంగం చేసుకొని శ్రీ మాస్టారి ఆశీస్సులు పదిలపరచు కోడానికి, వారి కృప సద్వినియోగము అవటానికి ఈ అపరిగ్రహం ఎంత ముఖ్యమో తర్వాత శ్రీ సార్ సూచన, సందేశంతో గానీ బోధపడలేదు, ఆచరణలోకి రాలేదు"** అని లక్ష్మిగారు అంటారు.


సార్ లెటర్ తో ఇచ్చిన సందేశం వలన అంతకుముందు నుండి అవధూత బోధామృతంలో మరలా మరలా సూచించే బోధ "ఎవ్వరి దగ్గర పడితే, ఎంత పడితే అంత తినటం సాధకులకు తగదు" అన్నది, "విమర్శలు (చెప్పుడు మాటలు) వింటే గంజి క్రింద పెట్టు అన్న మాట వర్తిస్తుంది", "స్వామి సేవకు తగము" అన్నవి అన్నీ లక్ష్మిగారి హృదయంలో సమన్వయమై,


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

“బయట ఊళ్లకు వెళ్ళినప్పుడు తినటం వల్లనే తరువాత బాబాపై సరిగా మనస్సు నిలప లేకపోవటం, అనవసరపు ఋణానుబంధాలు, చికాకులలో చిక్కుకోవటం జరుగుతున్నాయని” గుర్తింపు కలిగింది. అప్పటి నుండి ఆమె బయట తినటం, ఇతరులు ఇచ్చినవి, వండినవి తినటం మానేశారు. వారి చిన్నబ్బాయికి (సాయిశివకు) శ్రీ సార్ స్వయంగా చాలా స్పష్టంగా లెటర్ లో వ్రాసిన, చేసిన సూచన కూడా దీన్ని బలపరచటంతో అప్పటినుండి వారిద్దరిచే బయట తినకుండా ఉండే నియమం శ్రీ సార్ ఆచరింప చేసారు.

**కర్తవ్య బోధ**

సార్ ప్రసాద్ కు 1999 లో మొదట నేర్పించిన పాఠం - దేవుడు మననుండి కోరేది ఏమిటి? మన మనస్సు, కాలము, కృతజ్ఞత. ఆ విషయాన్ని ప్రసాద్ తన పుస్తకంలో వ్రాసుకుంటూ కృతజ్ఞత దగ్గర ‘జ్ఞ’ వ్రాయాలా, ‘ఘ్న’ వ్రాయాలా అని సందిగ్ధంలో పడ్డాడు. సుమారు 6 అడుగుల దూరంలో కూర్చున్న సార్ వెంటనే "ఏమి వ్రాస్తున్నావు" అని అడుగగానే “కృతజ్ఞత” అని ప్రసాద్ కు తట్టింది. ఈ రోజు సార్ చేసిన



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

మేలును గుర్తుంచుకుని సార్ కి కొంతైనా కృతజ్ఞత కలిగి ప్రసాద్ ఉన్నాడంటే కేవలం సార్ కృప.


ఒకసారి ప్రసాద్ వారం రోజులు గొలగమూడిలో ఉన్నాడు. ఆ సమయంలో చాగంటి కోటేశ్వరరావు గారు ప్రవచించిన భాగవతం వింటున్నప్పుడు అతనికి గజేంద్రమోక్షం, ప్రహ్లాదోపాఖ్యానం లోని శ్లోకాలు కంఠస్థం చేయాలనిపించింది. సార్ కి చెపితే ఏమీ మాట్లాడలేదు. తరవాత రోజు ప్రసాద్ కి ఆరు నెలల క్రితం తన చెల్లెలు అతనితో తన స్నేహితురాలికి సార్ వ్రాసిన క్రొత్త గ్రంధాలు పంపించమన్న విషయం గుర్తొచ్చి సార్ తో పుస్తకాలు కావాలని చెప్పాడు. సార్ పుస్తకాలను ఇవ్వటానికి వస్తుంటే 'ఎందుకు సార్! నేను తెచ్చుకుంటాను, మీరు తాళాలు ఇవ్వండి' అన్నాడు ప్రసాద్. సార్ "నేను రావాలి" అని ప్రసాద్ తో పాటు వచ్చారు. ప్రసాద్ పుస్తకాలు తీసుకుంటుంటే సార్ మాధవదాసు చరిత్ర కూడా పంపించమన్నారు. వాళ్ళు “కొత్త పుస్తకాలు పంపించమన్నారు” అని ప్రసాద్ నోటిదాకా వచ్చినా సార్ తో ఆ మాట చెప్పకుండా మాధవదాసు చరిత్ర ఒక కాపీని ప్రసాద్ తనకు కూడా తీసుకున్నాడు. ఆ గ్రంధంలో మాధవదాసు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

గారి గురువుగారు చెపుతూ **"శ్లోకాలు వల్లెవేయటం వల్ల ఏమీ రాదు అని ఇంకా చాలా విషయాలు చెప్పి వాటి వేటి వల్ల ఆత్మజ్ఞానం రాదు. కేవలం సద్గురు సేవ వల్ల మాత్రమే వస్తుంది"** అని చెప్పి ఉంది. అది చదివిన తర్వాత ప్రసాద్ కు భాగవతంలోని శ్లోకాలు కంఠస్థం చేయాలనే కోరిక పోయింది. కృతజ్ఞత, నియమ పాలన, సద్గురు సూచించిన రీతి విద్యుక్త, ధర్మాచరణ, సేవలతో సాగాలని నిర్ణయించుకున్నాడు.


శ్రీ బ్రహ్మం గారి మఠం నిర్మాణమప్పుడు శ్రీ రఘురామరాజు గారికి సార్ చందా పుస్తకం పంపించి “చందాలు వసూలు చెయ్యి” అన్నారు. అప్పుడు ఆయన సార్ కి ఉత్తరం వ్రాస్తూ ‘ఇలా చందాలు దండితే నలుగురూ నాలుగు రకాలుగా అంటారు అందువలన నాకు  అలవాటు లేదు, ఇష్టం లేదు' అని వ్రాసారు. సార్ ప్రత్యుత్తరంలో "ఇది, అది పోవటానికే! మఠం ఎలా అయినా నిర్మించబడుతుంది. నీలో ‘ఎవరినైనా ఎట్లా అడగాలి, నీ గురించి వాళ్లు అనుకుంటారు కదా!’ అని అనుకుంటున్నావే. నీవు నిజాయితీ పరుడవని నీకు తెలుసు, కానీ సిగ్గుపడుతున్నావంటే ఆ మేరకు జయించాల్సిన బలహీనత ఉంది. దాన్ని జయించటానికి నీకు చందా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

పుస్తకం పంపించాను. అంతేగానీ నీవు ఇవ్వకపోయినా, నీవు చందాలు వసూలు చెయ్యక పోయినా మఠం నిర్మాణం జరుగుతుంది" అని వ్రాసారు. ఆ తర్వాత రఘురామరాజు గారు చందాలు వసూలు చేసి సార్ కి పంపించారు. **సార్ ఆంతర్యం ఏమిటంటే మనమేమి చేసినా మన లోపల భావాలను శుద్ధి చేసుకోవటమే కానీ ఇంకొకళ్లను బాగు చేస్తున్నామా, మందిరాలు కట్టిస్తున్నామా అనేది కాదు అనేది స్పష్టమైంది. అంటే శ్రీ సార్ మనలో అంతర్గతంగా ఉన్న బలహీనతలని గుర్తింప చేసి వాటిని తొలగిస్తారు.**

సార్ శివరత్నంను సాయి మాస్టర్ నిలయంలో ఉన్న లెట్రిన్ టాంక్ నిండిపోయినప్పుడు దాన్లోని నీళ్ళను బకెట్ తో తోడి తీసేయమన్నారు. శివరత్నం అలా చేయటానికి సంశయిస్తూ రెండు రోజులు జాప్యం చేశాడు. మూడవ రోజు సార్ వచ్చి బకెట్ తో పెంట నీళ్ళను తీస్తుండే సరికి శివరత్నం వెళ్ళి ఆ పని పూర్తి చేశాడు. సార్ చేసింది చెప్తారు, చెప్పిందే చేస్తారు.


సాయిశివ ఇలా చెపుతున్నాడు: తన చిన్నప్పుడు శ్రద్ధ లేదు, సరిగ్గా చదువుకో లేదు. 25 మార్కులు కి ఏడు ఎనిమిది మార్కులు దాటితే చాలా గొప్ప అన్నమాట. అలా ఉన్న పరిస్థితి నుంచి సార్ ఎంత ట్రాన్స్ఫర్మేషన్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

తీసుకొచ్చారంటే చెప్పలేము. సార్ “నిత్య సత్యులు” అంటే సమాధి అనంతరం కొన్ని రోజులు ఉండి తర్వాత వదిలివేయటం కాదు కదా! ఎన్ని జన్మలైనా ఎప్పుడూ మనకు తోడుగా ఉంటూ మనల్ని నడిపించే వాళ్ళని నిత్యసత్యులు అంటారు, లేకపోతే అందరూ నిత్య సత్యులు అవరు కదా!

సార్ తో పరిచయం కాకముందు ఒక రకంగా, పరిచయం అయినప్పుడు ఒక విధంగా వివిధ మహాత్ముల రూపంలో చెప్పటం, వేరువేరు రూపాలలో అనుక్షణం భగవంతుడు నడిపిస్తున్నారు. సార్ దగ్గరికి వచ్చేదాకా చదువు మీద శ్రద్ధ మాత్రం లేదు. ఇది చదవాలి, ఇది సేవ దీని ద్వారా ఆయన సేవ ఇలా చేయాలి అనేది లేదు. మనము భగవంతునికి సాధన అనుకున్నా, పారాయణ అనుకున్నా, పూజ అనుకున్నా ఆయన ఇచ్చిన పనిని, కర్తవ్యాన్ని సరిగ్గా నిర్వహించకుండా ఇచ్చిన అవకాశాన్ని వినియోగించు కోకుండా వేరే ఎంత చేసినా ఆయన ఏక్సెప్ట్ చెయ్యరు (ఆంగీకరించరు) అని కొట్టొచ్చినట్లు చెప్పింది సారే!


అంతేకాకుండా కావలసిన మార్పులు సార్ తెప్పించారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ఐఐటి ఎంట్రన్స్ లో నేను క్వాలిఫై అవ్వలేదు. నాకు ఐఐటీలో చేయాలని చెప్పి మనసులో బలంగా ఉంది. ఎంసెట్లో 5776 ర్యాంకు వచ్చింది అందువల్ల మంచి కాలేజీలో ఇంజనీరింగ్ సీటు రాదు. అప్పటికి నా మనసులో వచ్చే సంవత్సరం ఐఐటి ఎంట్రెన్స్ టెస్ట్ లో బాగా వ్రాసి ఐఐటీలో ఇంజనీరింగ్ చేద్దాం అని ఉంది. కానీ నా మామయ్యకు భగవంతుడు ప్రేరణ పెట్టి నాతో 'నువ్వు ప్రస్తుతానికి ఇంజనీరింగ్ కాలేజీలో చేరు. ఎందువలన అంటే నీకు మంచి గ్రూపులో (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్) కాలేజీ సీటు కూడా దమ్మపేటకు దగ్గరగా పాల్వంచ లో వచ్చింది. నువ్వు చేరిన తర్వాత ఐఐటీకి ప్రిపేర్ అవ్వు. మంచి సీట్ వస్తే అప్పుడు వెళ్ళవచ్చు. ప్రస్తుతానికి ఈ కాలేజీలో చేరు' అని ప్రోత్సహించి నన్ను కన్విన్స్ చేసి చేర్పించారు.

సాయిశివ తనకు చదువు, ఆధ్యాత్మికతల గురించి ఉన్న దురవగాహనాలను సార్ కూలంకషంగా తీసివేసిన అనుభవం:


శివకి ఎంత మాత్రము ఇంజనీరింగ్ కోర్సు కంటిన్యూ చేద్దామనే ఆలోచన లేదు. అప్పటికి అతని అభిప్రాయంలో ఒక ప్రక్క ఈ చదువులన్నీ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

పొట్టకూటి చదువులు అంత ముఖ్యమైనవి కావు, భగవంతుని మన పూజ, పారాయణతో మెప్పించాలని ఉండేది. మరొక ప్రక్క పాల్వంచ కాలేజీ అంత పెద్ద కాలేజీ కాదు కాబట్టి అక్కడ చదవటం గాక ఒక సంవత్సరం కష్టపడి IIT కి ప్రిపేర్ అవ్వాలని ఉండేది. ఒక సరైన సమన్వయం లేని ఈ రెండు భిన్న అభిప్రాయలు సాయిశివకు ఉండేవి. అతని నాన్నగారు సాయిశివకి EAMCETలో సీట్ వస్తే శ్రీ వెంకయ్యస్వామి వద్ద నిద్ర చేస్తామన్న మ్రొక్కుననుసరించి గొలగమూడి వచ్చి మూడు నిద్రలు చేసారు.


శివ వెంకయ్య స్వామి దర్శనం చేసుకుని, అతని శక్తి మేరకు స్వామిని ప్రార్థించి, శ్రీ సుబ్బరామయ్య సార్ తో పెద్దగా పరిచయం లేకున్నా 'స్వామీ! సార్ రూపంలో నేను ఏమి చేయాలో చెప్పాలి. నేను అది చేస్తాను' అని మొక్కుకున్నాడు. శివ ఉద్దేశం సాధన గురించి అది చెయ్యి, ఇది చెయ్యి అని చెబుతారని అనుకున్నాడు. ఎందువలన ? మిగిలినవన్నీ లౌకికాలు కాబట్టి. అందువల్ల ఆధ్యాత్మికంగా చెబుతారని అనుకున్నాడు. చదువులు ఉద్యోగాలు అంతకంటే ఎక్కువ ఏదో ఉంది దాని గురించి చెప్పాలి అనుకున్నాడు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

ఇంటికి తిరిగి వచ్చే ముందు శ్రీ సార్ ను సాయిశివ, అతని నాన్నగారు కలిసారు. సార్ ‘’వెంకయ్యస్వామి నీకు పాల్వంచ ఇంజనీరింగ్ కాలేజీలో సీట్ ఇప్పించారు. కనుక ఆ పనిని టాప్ మోస్ట్ గా ఎవ్వరూ చేయలేనంతగా చేసి ఆయనను సంతోషపరిచేటట్లు చేయాలి. **క్షుణ్ణంగా ఆయనను మెప్పించేంతగా చేయటమే అయన (భగవంతుని) సేవ**” అని చెప్పారు. “ఎన్ని సార్లు పారాయణ చేయాలో చెప్తారు” అనుకుంటే ఇలా చెప్పారు ఏమిటీ? సరేలే అనుకున్నాడే గానీ సార్ చెప్పిన విషయాన్ని అంత సీరియస్ గా తీసుకోలేదు. ఇది ఎంత చిత్రమో సాయిశివకు అప్పుడు అవగతం కాలేదు. అతను అనుకున్న ఆధ్యాత్మిక సందేశమో, లేక IIT కోచింగ్ గురించో గాకుండా, పాల్వంచ కాలేజీ లో సీట్ ఇచ్చినదని స్వామే అని చెప్పటం, స్వామి ఇచ్చిన దానిని ఆయనకు మెప్పించేలా చేయాలనే దివ్య సందేశం ఇచ్చారు (కొద్దిగా కూడా ఉహించని విధంగా).

కానీ మునుపు తనకు ఉన్న అలవాటు, అవగాహన అనుసరించి పాల్వంచ కాలేజీలో చేరాక భరద్వాజ మాస్టారు వ్రాసిన మహాత్ముల చరిత్రలెన్నో సాయిశివ పాల్వంచకు తీసుకు వెళ్ళాడు. ఆ పుస్తకాలు



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

చదవటంలో "'నిష్కామ కర్మ శ్రీ అనంతాచార్యులు ఎలా చేసారు?" అనే ప్రశ్న వస్తే, శ్రీ సుబ్బరామయ్య సార్ కు లెటర్ వ్రాసాడు. శ్రీ సార్ వద్ద నుండి ఆ ప్రశ్నకు ప్రతిగా ఒక లెటర్ వచ్చింది. అందులో అతని ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ సార్ **"భగవంతుడు నీకు నిర్దేశించిన పని చదువును నీ ఆశ్రమ ధర్మాన్ననుసరించి బ్రహ్మచర్యంతోనూ, ఇంద్రియ చాపల్యాలకు, చిరుతిండ్లకు దూరంగా ఉండి ఆచరిస్తే లక్ష్యసిద్ధి కుదురుతుందని, మొహమాటాలకు లొంగక, బురదలో లాగే ఫ్రెండ్స్ నుండి దూరంగా ఉంటూ చక్కని చదువునే ముఖ్య పూజగా సాధించి ఆ విద్య ద్వారా నిష్కామ కర్మ చేయమని"** వ్రాసారు. సాయిశివ కోరకనే అతని జీవితానికి తగ్గ సందేశాన్ని వ్రాత పూర్వకంగా స్పష్ట పరిచారు, పునః ప్రసాదించారు.


తర్వాత శివకు తెలియకుండానే సార్ కి లెటర్లు వ్రాయించటం స్టార్ట్ చేయించారు. అప్పటిదాకా ఉన్న ఐఐటీ కి ప్రిపేర్ అవ్వాలి, లాంగ్ టర్మ్ కి ప్రిపేర్ అవ్వాలి అనే ఆలోచనలు పోయి స్వామి మెచ్చుకునే అంతగా చదవాలి, టాప్ మోస్ట్ గా చదవాలి అనే భావన తెప్పించారు, చేయించారు శ్రీ సార్. ఆ లెటర్ లకు రిప్లై లు వస్తు ఆయనే మోటివేట్ చేసి చేయించారు. అతనికి తెలియకనే సార్ లెటర్స్ లను పారాయణలా మరలా మరలా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

చదువుకుని జీర్ణించుకుని ఆచరించాలనే బుద్ధి సాయిశివకు శ్రీ సుబ్బరామయ్య సార్ కలిగించారు. లెటర్ల ద్వారా విద్యార్ధి లక్షణాలు గూర్చి, బ్రహ్మచర్యం గూర్చి వ్రాస్తుండటం, భగవంతుడు ఇచ్చిన పనిని శక్తినంతా వినియోగించి చేయటం ముఖ్యము అని శ్రీ సార్ సూచించటం తో సాయిశివ ఎక్కువ సమయం (భగవంతుడు అనుగ్రహించిన సేవ) చదువు పై లగ్నం చేసి మిగిలిన సమయంలో భగవంతుని (తత్వం) పై మనస్సు నిలిపేవాడు. **శ్రీ సార్ లెటర్లు లోని ప్రతి వాఖ్యము మంత్రము గా పనిచేసేవి.**


తర్వాత ఎక్కడైనా బయట తింటే శివ ఆరోగ్యం పాడవుతూ ఉన్నప్పుడు, సార్ కి లెటర్ వ్రాసి సార్ చెప్పినట్లు చేయటం శివ స్టార్ట్ చేశాడు. అప్పుడు సార్ మాటే వేదం. శ్రీ సార్ శివను ఎక్కడకు వెళ్ళినా తన వంట తనే చేసుకొని తినమని వ్రాసారు. “తన వంట తనే తినటం” అనేది అప్పట్లో వింతగా కొత్తగా ఉండేది. కానీ ఎక్కడికి వెళ్ళినా ఏ ఊరు వెల్లినా అలానే చేసేవాడు. ఎప్పుడైనా ఎవరైనా ఆ విషయమై తిట్టినప్పుడు సార్ కు లెటర్ రాస్తే సార్ ప్రత్యుత్తరంతో సమాధాన పరిచేవారు. సార్ చెప్పిన దాన్ని ఆచరించేవాడు. **అప్పుడు ఎలా మార్చారు అంటే తక్కిన ప్రపంచమంతా ఒక**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**ప్రక్క, సార్ మాట మాత్రం ఒక ప్రక్క ఉండేది. సార్ చెపితే రెండో ఆలోచన లేకుండా సార్ మాట ఖచ్చితంగా పాటించాలి అనేది ఉండేది.** అది చాలా గొప్ప విషయం. ఎందువలన? సార్ యొక్క గొప్పతనం అప్పట్లో కొంతైనా తెలియదు. కానీ ఆయన గొప్పతనం తెలియకుండా ఆయన మాట ఖచ్చితంగా చేయాలి, ఆయన డైరెక్షన్ ఫాలో అవ్వాలి అనేది సామాన్యంగా జరగదు. కానీ అట్టి ప్రేరణ కేవలం సద్గురు సార్ కరుణ, కృప మాత్రమే!

**సన్మాత్రాయ నమః**

"ఎవరికి ఏమి చేసినా ఎలా చేసినా భగవంతునికే చెందుతుంది" నిత్యసత్యులు గా శ్రీ సార్ సందేశం.

ఒక విషయం ఇలా చేయాలి అనుకున్నది, కొన్ని సంవత్సరాలు అయినా కొన్ని కొన్ని విషయాలు ఎన్ని జన్మలైనా చేయలేము. కానీ చాలా విషయాల్లో అలా చేయించటం సార్ తమ తపశ్శక్తిని ధారపోసి అనుక్షణము ఇక్కడ సర్వాంతర్యామిగా చూస్తూ చేయిస్తున్నారు అనే అనుభవాలు ఎన్నో ఇచ్చారు.

శ్రీ సార్ సమాధి అయ్యాక 2019 లో ఒకసారి కలలో సార్ వారి ఇంట్లో ఉన్నారు. శివను పిలిచి T V చూడద్దు అని చెప్పారు అంటే సార్ అనుక్షణం

ఇప్పటికి మనను గమనిస్తూ ఎప్పుడు ఏమి చేయాలో ఎలా చెప్పాలో చెబుతున్నారు.

కొంతకాలమైన తరువాత ఆఫీసులో మాట్లాడుతున్నప్పుడు వారు ఇలా చేశారు, వీరు ఇలా చేశారు అని, ఎవరికి ఎలా చెప్పాలి? అనే ఆలోచనలు సాయి శివకి వస్తూ ఉండేవి.


డిసెంబర్ 20 2019 రాత్రి అతని కలలో సుబ్బరామయ్య సార్ కనబడ్డారు : కలలో సాయి అన్నయ్య, ప్రసాదు, శివ సార్ దగ్గర సార్ ఇంటి ముందర వరండాలో కూర్చున్నాము. ఎప్పటిలాగే సుబ్బరామయ్య సార్ చెబుతున్నారు "ఎవరితో ఏమన్నా, ఎవరికి ఏమి చేసినా, ఎవరి గురించి ఆలోచనలు వచ్చినా అది భగవంతునికే చెందుతుంది" అని చెప్పారు. సార్ చెప్పినది ప్రసాద్ కు అర్థం కాకపోవడం వలన సార్ ఏమి చెప్పారు? అని శివను అడిగాడు. శివ తనకు అర్థమైనది ప్రసాద్ తో 'ఇతరులతో ప్రవర్తించేటప్పుడు వారిలో భగవంతునే చూస్తూ ఏమి చేసినా అది భగవంతునికే చెందుతుంది అని చెప్పారు' అని అన్నాడు. అంటే శివ భావమేమంటే అలా భగవంతుని చూడకుండా చేస్తే ఎదురుగా ఉన్న


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

మనిషికి చెందుతుంది అని. వెంటనే సార్ నవ్వుతూ **"అది కాదు స్వామీ! నేను చెప్పింది. వారిలో నువ్వు భగవంతుని చూసినా, చూడక పోయినా ఆ ప్రతి చర్యలూ, ఆలోచనలు, మాటలు, పనులూ కూడా భగవంతునికే చెందుతుంది"** అని చెప్పారు. అంటే నువ్వు ఎదుటి వ్యక్తిలో భగవంతుని చూసినా చూడకపోయినా నువ్వు చేసేది అనుకునేది ఆ భగవంతునికే చెందుతుంది అని చెప్పారు.


ఎప్పుడు ఏది అవసరమో ఆయా సమయానికి అది చేస్తూ ఆయన నిత్య సత్యులుగా నడిపిస్తున్నారు. మన పిల్లల్ని ఏదైనా పని చెప్పినప్పుడు వారు చేయకపోతే ఒకటి రెండు సార్లు చెప్తాము. అప్పటికీ చేయకపోతే మీకైనా సిగ్గుండాలి, నాకైనా సిగ్గుండాలి ఇంక చెప్పకూడదు, అని ఎన్నటికీ ఈ విషయం వాళ్ల దగ్గర ప్రస్తావన చేయకూడదు అని అనిపిస్తుంది. అలాంటిది సుబ్బరామయ్య సార్ ఎన్నిసార్లు చెప్పారు? ఎన్ని జన్మల నుంచి చెబుతూ ఉన్నారు? మనం చెయ్యకపోయినా ఆయన ఏ మాత్రం పట్టు వదలకుండా ప్రేమతో, కరుణతో మనకు చెప్పే విధానం చూస్తే వారి అనంత కరుణ తెలుస్తుంది. లేకపోతే మనం మన పిల్లల్ని రెండుసార్లు చెప్పి చేయకపోతే వదిలేద్దాం అనుకుంటాము. మరి సార్ ఏనాడూ కూడా ఎన్ని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

సార్లు చెప్పాలి అని వదేలేసినది, లేకపోతే అసహనంగా మాట్లాడిన సందర్భాలు లేవు. **అనంత కరుణమయులు శ్రీ సార్. అట్టి గురు భోధ హృదయగతం కావటం, అనుసరించడమే మనకు తరుణోపాయం.**

సార్ నిత్య సత్యులై అనుక్షణము చూస్తూ నేర్పించినది సాయిశివ ఇంకా ఇలా చెపుతున్నారు:


ఆఫీస్ లో గానీ ల్యాబ్ లో గానీ సెక్రటరీకి ఏమి చేయాలో చెప్పాను. తర్వాత ఆ సెక్రెటరీ చేసే పని తీరును బట్టీ ఆమెకి మినిమం ఏమి చెయ్యాలో కూడా తెలియకుండా ఎలా ఉంటారు?, ఈ మాత్రం కూడా తెలియదు అని మనసులో భావన ఉండేది. అంతేకాకుండా కొన్నిసార్లు సెక్రటరీతో ప్రతి ఒక్క విషయము నేను చెప్పాలా? ఈ మాత్రం కూడా తెలియదా నీవు నాకు సెక్రటరీనా?, లేక నీకు నేను సెక్రటరీనా? అనే ఆలోచనలు వచ్చాయి. వాళ్ళలో భగవంతుడిని చూడటం కాక, వారి పట్ల మన భావాలు ఎలా ఉన్నాయో చూపించటానికా? అన్నట్లు ఒకరోజు స్వప్నంలో సార్ శివకు కరెంట్ మీటర్ బిల్లు ఇచ్చి, ఒక ఇల్లు చూపించి పని చేయమని చెప్పారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

సార్ ఏమి చేయమన్నారో శివకు అర్థం కాలేదు. సార్ వెంటనే గబా గబా వచ్చి ఇది చెప్పాను, ఇలా చెయ్యాలని చెప్పాను అని చెపుతున్నారు. (సార్ భౌతికంగా ఉన్నప్పుడూ కూడా చెప్పిన చిన్న పనులు అర్థం కాకపోయినా సార్ ఏనాడూ ఇది కూడా అర్థం కాలేదా? ఎందుకయ్యా ఈ చదువులు? అని ఏనాడూ అనలేదు. కానీ నేను ఏమి చేస్తున్నాను? ఈ మాత్రం తెలియకపోతే వీళ్ళు ఇంత చదువుకుని ఉపయోగం ఏముంది? అని అనుకుంటున్నాను, అంటున్నాను.) అంటే నాకు ఏమి ఎలా చెయ్యాలో నేర్పిస్తున్నారు, చెబుతున్నారు ఆ సంఘటనతో **"మీకు ఎన్ని సార్లు చెప్పాను, ఎలా చేశాను. మీరు అవతల వారితో ఏమి చేస్తున్నారు" అని చెపుతున్నట్లున్నది.**

**భగవంతునికి ఇష్టమైన మనస్సు, కాలము అర్పించేటట్లు శిక్షణ శ్రీ సార్ ఎలా ఇచ్చారో సునీత ఇలా పంచుకుంటోంది.**


సునీత ప్రతిరోజు ఉదయం నాలుగు గంటల కల్లా శ్రీ వెంకయ్య స్వామి వారి సమాధి మందిరం దగ్గరికి వెళ్ళి ప్రదక్షిణలు చేసేది. సరిగ్గా సమయానికి స్వామి దగ్గరకి వెళ్ళటమే ప్రధానంగా చేసేది. ఉదయం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

నాలుగు గంటలకు స్వామి దగ్గరికి వెళ్లడానికి ఒక్కొక్కసారి దంతధావనం చేయటానికి వీలు లేనప్పుడు సాయి మాస్టర్ నిలయం నుండి బయలు దేరే ముందర అక్కడ వేప పుల్ల తీసుకుని దంతధావనం చేసుకుంటూ, మందిరం ముందర ఉన్న కుళాయి దగ్గర శుభ్రం చేసుకొని స్వామి దర్శనానికి వెళ్ళేది. **సార్ కి కరెక్ట్ టైంకి మందిరంలోకి వెళ్ళటం ముఖ్యంగా ఉండేది, అంతేగానీ స్నానం చేసావా ? లేదా ? అనేది అసలు లెక్కలోకి తీసుకునే వారు కాదు.**

నగేష్, హైమావతి అనే భక్తులు ఇలా చెప్తున్నారు:

**'ఏ పనైనా అవ్వకపోయినా భగవంతునికి సమయం ఇవ్వటం అనేది తప్పకుండా జరుగుతుంది అది కేవలం సుబ్బరామయ్య సార్ కృప'.**

**వేణుగోపాల్ గారు ఇలా చెబుతున్నారు:**


'మమ్మల్ని అందర్నీ కూడా కన్స్ట్రక్షన్ వర్క్ లో సారు ఇన్వాల్వ్ చేసేవారు. అందరికీ ఒకటే అభిప్రాయము. అంత పని చేసినా ఏ ఒక్కరూ కూడా అలసిపోయే వారు కాదు. అదంతా సార్ తమ శక్తి పాతము చేత ఆ పనులను చేయించి, అక్కడ పనిచేసిన వారికి సర్వ శుభములు కలిగిస్తున్నారు. మహాత్ముల సన్నిధికి వెళ్ళినప్పుడు వారు తమ శక్తి పాతము చేత ఎవరికి కావలసింది వారికి అనుగ్రహిస్తారు. మనందరినీ సుబ్బరామయ్య సార్ ఎన్నో నెపాల మీద గొలగమూడి రప్పించారు. అందరి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

చేత కర్మ క్షాళన చేయించారు. ప్రదక్షిణలు చేయించేవారు, కన్స్ట్రక్షన్ వర్క్ లో ఇన్వాల్వ్ చేసేవారు, ఎవరికైతే ఏ పని అయితే ఇష్టం లేదో ఆ పనే చేయించేవారు. అలా చేయించి మనందరినీ ఆయన దగ్గరే ఉంచుకున్నారు'.

**సంస్కారాలను మార్చే మహా వైద్యులు**

సాయిశివ ఇలా చెబుతున్నాడు:

సుబ్బరామయ్య సార్ చాలా సందర్భాలలో మనకి డైరెక్ట్ గా చెబితే మనం బాధ పడతామని, ఇన్ఫీరియారిటీ ఫీల్ అవుతామన్న సందర్భాలలో ఆ విషయాన్ని తన మీద పెట్టుకుని చెప్పుకోవడం చెప్పటం కానీ, వేరే వారిని వారు చేసే తప్పులు ఎంచుతున్నట్టు చెప్పేవారు. కానీ ఎవరికైతే ఆ మాటలు ఉద్దేశించారో వారికి సరిగ్గా హెచ్చరిస్తున్నట్లు గుర్తింపు కలుగ చేసేవారు. చూడటానికి సార్ ఇతరులను ఎందుకు ఇలా విమర్శిస్తున్నారని ఉంటుంది. కానీ ఎవరికీ ఆ విషయం చెప్పదలుచుకున్నారో వారికి మాత్రం సూటిగా అర్థం అయ్యేది.


ఉదాహరణకు వారం వారం గొలగమూడి వెళుతున్నప్పుడు సాయిశివకు జరిగిన ఒక సన్నివేశం. సామాన్యంగా ఆ వారంలో చేసిన వాటిలో తప్పులు, పొరపాట్లు గుర్తించేటట్లు చేసి, ఏమి చేసుకోవాలో శ్రీ సార్ సత్సంగం ద్వారా, లేదా మామూలుగా మాట్లాడుతూ కూడా చెప్పేవారు. ఒకసారి రవి, సాయిశివ బెంగుళూరు ఐఐఎస్సి హాస్టల్ రూమ్ లో కూర్చుని అంతకుముందు చేసినవి, చిన్నప్పుడు ఎలా ఉన్నారు మొదలైన పాత విషయాలను గుర్తు చేసుకోవడంలో కాలం వ్యర్థం చేశారు. ఆ విషయం వారు సరదాగా చెప్పుకున్నారు కానీ అది తప్పు అని వారికి తట్టలేదు. తర్వాత గొలగమూడికి వెళ్ళినప్పుడు శ్రీ వెంకయ్య స్వామి మందిరం నుండి సాయిమాస్టర్ నిలయంకి నడిచి వస్తుంటే సార్ సడెన్ గా ఆగి కొంచెం వెనక్కి వచ్చి ఒకరిని చూపిస్తూ, ముందుకు నడుస్తూ ఇలా చెప్పారు. “ఎప్పుడు అక్కర్లేని న్యూస్ పేపర్ చదువుతూ ఉండటం, లేదంటే ఎప్పుడూ చిన్నప్పుడు జరిగినవి గుర్తుతెచ్చుకుంటూ ఊసుపోని కబుర్లు చెప్పుకుంటూ ఉంటారు. దానివలన ఎవరికి ఏమి ఉపయోగముంది. **వెంకయ్య స్వామి దగ్గర ఉండి కూడా చేసే పని ఏమంటే అలా చిన్నప్పటివి తలుచుకుంటూ**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**అక్కరలేని సంభాషణల్లో కాలాన్ని వ్యర్థం చేసుకుంటారు" అని** గట్టిగా ఆయనను తిట్టినట్లు తిట్టారు. వెంటనే ఆ వారంలో **వారు చేసిన తప్పును గుర్తించేటట్లు, సరిదిద్దుకునేటట్లు చేశారు**.

ఒక సమయంలో ప్రసాద్ అందరితోనూ వంతు పెట్టుకునేవాడు. "నాకంటే వాళ్ళు ఏం గొప్ప? నేను ఎవరి కంటే తక్కువ' అనే భావాలు ప్రసాద్ కి ఉండేవి. ప్రసాద్ శ్రీ సార్ కి ఈ విషయం చెప్పాడు. సార్ ప్రసాద్ ను "కాక బలి" పెట్టమని చెప్పారు. బెంగళూరు వచ్చిన తర్వాత ఒక మూడు రోజులు అంటే సోమవారం నుంచి బుధవారం దాకా మనస్ఫూర్తిగా ప్రసాద్ అన్నం తినే ముందర భావయుక్తంగా కాకబలి పెట్టాడు. బుధవారం రోజు ప్రసాద్ కి వచ్చిన భావ పరంపర ఇలా ఉన్నది : ఎంత మంది శ్రమ వల్ల ఆహారం నా చేతికి వచ్చింది. అన్నం మనకు రావటానికి వడ్లు కోసేవారు, వడ్ల నుండి బియ్యం తీసే మోటార్, దానిని తయారు చేసిన వాళ్ళు, ఇలా ఎంతో మంది కష్టపడ్డారు. అది నా కోసం కాదు అందరి కోసం చేశారు. వంతు పెట్టుకోవాలంటే ప్రపంచంలోని ప్రతి ఒక్క వ్యక్తితో పెట్టుకోవాలి

అందువలన వంతులు పెట్టుకోవటం అవివేకము అనిపించింది. అప్పటి నుండి ప్రసాద్ కి ఇంకొకరితో వంతు పెట్టుకోవటం తగ్గి పోయింది.

ప్రసాద్ ఆఫీస్ లో చేరిన మొట్టమొదటలో తన సహోద్యోగులతో కలిసి కెఫేటేరియాలో పిచ్చాపాటి కబుర్లు చెప్పేవాడు. ఒకసారి సార్ తో ఈ విషయం చెపుతూ 'ఒక్కొక్కసారి నాకు మాట్లాడటం ఇష్టం లేకపోయినా కూడా వారితో మాట్లాడకపోతే బాగుండదని మాట్లాడుతుంటాను' అని చెప్పాడు. వెంటనే సార్ తన నోటి మీద కుడి చేతి చూపుడు వేలు వేసుకొని (అది తప్పు అన్నట్లు చెప్తూ) **"అలాంటి కబుర్లు చెప్పటం వల్ల ఎంత ఎనర్జీ వేస్ట్ అయిపోతుందో తెలుసా?"** అని అన్నారు. తర్వాత నుంచి ప్రసాద్ కెఫేటేరియాలో పిచ్చాపాటి కబుర్లు మానేశాడు.


ఒకసారి ఆఫీసు పని మీద ప్రసాద్ అమెరికాకు 9 నెలలు వెళ్లాల్సి వచ్చింది. అప్పుడు అమెరికాలో ఉన్న అమ్మాయిలని చూసి పిచ్చి పిచ్చి ఆలోచనలు చేయటం, రొమాంటిక్ సీరియల్స్, సినిమాలు చూసేవాడు. సార్ కి ఈ విషయం చెప్తూ ఉత్తరం వ్రాశాడు. దానికి సార్ రిప్లై ఇస్తూ సొల్యూషన్ చెప్పారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ఇలాంటి ఆలోచనలకు కారణం-

**ఒకటి దుష్ట సాంగత్యం : మనుషులు గాని పుస్తకాలు గాని ఉంటుంది**

**రెండవ కారణం మనం తినే ఆహారం. ఆహారం కూడా కామ వాసనలు రేకెత్తిస్తుంది. ఏ ఆహారం తింటే ఇలాంటి ఆలోచనలు వస్తున్నాయి? అనేది నీవే గమనించి అలాంటి ఆహారం వర్జించు అని చెప్పారు.**

ఈ లెటర్ చేరిన తర్వాత ప్రసాద్ కు తను చాక్లెట్ తిన్న తర్వాత కామపు ఆలోచనలు ఎక్కువగా రావడం గుర్తింపు కలిగి, వాటిని తినటం మానేశాడు. ఆనాటి నుండి ప్రసాద్ మనసును ప్రశాంత పరిచారు.

**నిష్కామ కర్మ - సద్గురు సేవ**

వేంకటేశ్వర రావు తనకు సార్ ప్రసాదించిన పుస్తకాల ముద్రణ సేవ గురించి ఇలా చెపుతున్నారు :

వేంకటేశ్వరరావు (హైదరాబాదు) ఉద్యోగంలో జాయిన్ అయిన తర్వాత సార్ దగ్గరికి వెళితే సార్ 70 వేలు రూపాయలు ఇచ్చి వార్తాలాపం ప్రింట్ చేయించమన్నారు. వేంకటేశ్వరరావుకు ప్రింటింగ్ గురించి ఏమీ తెలియకపోయినా సార్ మాటకు మాత్రం అడ్డు చెప్పలేదు. అతను

హైదరాబాద్ కు వెళ్ళిన తర్వాత సార్ సూచన ప్రకారం ఓం సాయి గ్రాఫిక్స్ లో ప్రింట్ చేయించాడు. ఒక రకంగా చెప్పాలంటే శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాష్టారికి ఇష్టమైన వార్తాలాపం గ్రంథం ముద్రణలో లేదు. ఈ బుక్ printing చేయించడంలో అతనికొచ్చిన అవకాశాన్ని తన మహద్భాగ్యంగా భావిస్తున్నాడు.

హైదరాబాదులో వేంకటేశ్వరరావు రూమ్మేట్ టైపింగ్ చేసేవాడు. అందువలన వేంకటేశ్వరరావు ఒక కంప్యూటర్ సిస్టమ్ కొన్నాడు. సార్ పంపించిన గ్రంధాలని అతని రూమ్మేట్ టైపు చేసేవాడు. వేంకటేశ్వర రావు ప్రూఫ్ రీడింగ్ చేసేవాడు. అలా గ్రంథ ముద్రణకి తన వంతు సేవ చేసే భాగ్యం కలిగించారు.


అంతకు ముందు దాకా నెల్లూరులో పుస్తకాల ప్రింటింగ్ ఎక్కువ ఖరీదుగా ఉండేది. ఎప్పుడైతే హైదరాబాద్ కు ప్రింటింగ్ మార్చారో అప్పటి నుండి చిన్న చిన్న పుస్తకాలు ఒక్కొక్కటి ఒక రూపాయికి ప్రింటింగ్ జరిగేది. సార్ ప్రతి సంవత్సరం దాదాపు రెండు నుంచి మూడు లక్షల రూపాయల పుస్తకాలు ప్రింటింగ్ చేయిస్తుంటారు. అంతేకాకుండా ఎక్కడ తక్కువ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ఖర్చుకి ప్రింటింగ్ చేస్తారో తెలుసుకొని చేయించడం ద్వారా సార్ గ్రంధాలు తక్కువ ఖర్చుకి ప్రింటింగ్ అయ్యేవి, మన అందరికి తక్కువ ధరలో స్వామి లీలలు, చరిత్రలు లభ్యం కావటానికి సార్ ఆరాటం, చేయించే యత్నం మనకు మార్గ దర్శకం.


రవికుమార్ గారు శ్రీ సుబ్బరామయ్య సార్ యొక్క సేవను గురించి ఇలా చెపుతున్నారు : సార్ చెప్పింది చేస్తారు. చేసేదే చెపుతారు. ఒకసారి సార్ తల్లిగారికి చెయ్యి విరిగితే ఆమెను వైద్యానికి పుత్తూరు ఊరికి రెండు మూడు కిలోమీటర్ల శివార్లలో ఉన్న వైద్యాలయానికి తీసుకు వెళ్లారు. సార్ అక్కడికి వెళ్ళిన రోజు రాత్రి 11గంటలకు కాలు విరిగిన ఒకతనిని కొందరు మోసుకు వచ్చారు. వారు చాలా దూరం నుండి వచ్చినట్లున్నారు అందువలన అలసిపోయారు. అందువలన అతని తీసుకు వచ్చిన వెంబడే వాళ్ళు నిద్రపోయారు. కానీ ఆ కాలు విరిగిన అతను నొప్పని, ఆకలి అని అంటున్నా ఎవరూ పట్టించుకోలేదు. సార్ అతని ఆకలి బాధకు చలించి అంత రాత్రి పూట రెండు మూడు కిలోమీటర్ల దూరం నడిచి ఊర్లోకి వెళ్లి అక్కడ ఏదో ఒక ఇంటిలో వెలుగు కనిపిస్తే ఆ ఇంటి వారిని విచారించి, ఆ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తస్వామి

దగ్గరలో ఉన్న హోటల్ కు వెళ్లి, వాళ్ళను నిద్ర లేపి, అల్పాహారాన్ని చేయించి, దాన్ని తీసుకు వెళ్లి ఆ కాలు విరిగిన అతని ఆకలి తీర్చారు. సార్ కి సంబంధం లేని ఎవరి కోసమో అంత చేసే సరికి ఆయనకి ఎంతటి కరుణ అని అనిపిస్తుంది. అంతేగాక సార్ రిస్క్ టేకర్ అనిపిస్తుంది.

'నేను భగవంతునికి కాలం ఇస్తున్నాను అంటే కేవలం సార్ కృప మాత్రమే' అని రవికుమార్ గారు చెపుతారు. ఆయన శ్రీ సార్ పుస్తకాలు చదివి భగవంతునికి ఒకే సమయం ఇవ్వటం ప్రారంభించారు. ఆరతులు ఒకే సమయంలో చేయలేక పోతున్నాను అని సార్ కి లెటర్ వ్రాస్తే సార్ ప్రత్యుత్తరంలో **“నాకు ఆరోగ్యం బాగుండే ప్రొద్దున్న రెండు గంటలకు లేస్తున్నానా, స్నానం చేస్తున్నానా, పూజ చేస్తున్నానా?”** అని చెప్పినది రవికుమార్ గారిని మార్చేసినది. తర్వాత నుండి రవికుమార్ గారు ప్రయాణం చేస్తున్నప్పుడు కూడా పూజ కోసం సమయం కేటాయించగలిగారు అంటే సార్ స్ఫూర్తిదాయక జీవిత విధానం మాత్రమే!


ఒకసారి శేషుకృష్ణ వాళ్ళ అమ్మగారు, అక్కగారు గొలగమూడిలో ఉన్నారు. సార్ వారి దగ్గరకు వచ్చి “అమ్మా! సాయి మాస్టర్ నిలయం పైన


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


అంతా కూడా చాలా దుమ్ము, ధూళిగా ఉంది. అది శుభ్రం చేసి పెడతారా! నేను నా అనే వాళ్ళకు మాత్రమే చెపుతాను" అని చెప్పారు. అప్పుడు శేషుకృష్ణ అమ్మ, అతని అక్క 'సార్! మీరు చెప్పింది మేము చేస్తాము' అని చెప్పి మొదటి అంతస్తులో ఉన్న గదిని శుభ్రం చేసారు. ముఖ్యంగా పని చేయటం కన్నా కూడా సార్ అన్న మాట "నా అనే వాళ్ళకే చెప్తాను" అనేది వారి మనసులో అలా నిలిచిపోయింది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

వెంకటేశ్వర రావు గారు (హైదరాబాద్, వాసవి కాలేజీ ప్రొఫెసర్) సద్గురువు శ్రీ సుబ్బరామయ్య సార్ ఆచరింప చేసిన ధర్మాచరణ గూర్చి ఇలా పంచుకుంటున్నారు:

❖ తల్లిదండ్రులను సేవించటం.
❖ ఉద్యోగంలో బాధ్యతలను సరిగా చేసేలా ప్రోత్సహించటం ద్వారా పని కష్టంగా ఉన్నా ఇష్టంగా చేసేటట్లు మనసు మార్చడం.
❖ క్లాస్ కి వెళ్లే ముందు సరిగ్గా ప్రిపేర్ అయ్యి క్లాస్ చెప్పేటట్టు చేయడం.
❖ గవర్నమెంట్ కి కట్టవలసిన టాక్స్ పూర్తిగా కట్టేటట్టు చేయడం.
❖ దానం చేసేటప్పుడు మనిషి కుంటి వాడా, వికలాంగులాంగుడా అని చూడకుండా మనసుకు ఇవ్వాలనిపిస్తే ఇవ్వవలెను. నువ్వు ఇచ్చే రూపాయికి వాళ్ళు వికలాంగులు కానవసరం లేదు అని చెప్పారు. అడిగినవారు సాయి, స్వామి అనే భావంతో చేతనైన సాయం చేయమని చెప్పారు.

- సినిమాకి వెళితే ఆ డబ్బు బ్లాక్ మనీ రూపంలో పోతుంది. భగవంతుని మీద మనసు నిలబడదు అని చెప్పారు. అప్పటినుంచి సినిమాలకు పోకుండా మానేశాను.
- మన దగ్గర ఉన్న డబ్బులు వడ్డీలకు మార్చవద్దు. వడ్డికి ఇస్తే కుమార్తెకు వేశ్య వృత్తి నేర్పినట్లు అని చెప్పేవారు. అప్పటినుంచి మిగిలిన డబ్బులు గవర్నమెంట్ బ్యాంక్ లోనే వేసుకుంటున్నాను.
- నాకు ఆహారం తీసుకోవటం లో కంట్రోల్ ఉండదు. అందువల్ల సోమరితనం ఎక్కువగా ఉండేది. ఆహార నియమం పాటించడం, కంట్రోల్ గా తినటం సార్ దయవల్ల కొద్దిగా నేర్చుకున్నాను.

## సద్గురు అనుగ్రహం

సద్గురు అనుగ్రహం కలిగే మార్గం గూర్చి శ్రీ సార్ - భరద్వాజ మాష్టర్ గారు భోధించిన సన్నివేశాలు స్మరించుకొని సార్ వివిధ భక్తులకు ప్రసాదించిన అనుభవాలను ఇచ్చట స్మరించుకొందాము.


**శ్రీ సార్ తో - సన్నివేశం 1**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ప్ర 1. పారాయణలు పూజలు చేయడం కూడా ముందు నిర్ణయం ప్రకారం జరుగుతుంటాయా?

ఆన్సర్: అంతా ముందు నిర్ణయమే - అలా కాకుంటే అందరూ పారాయణలు, పూజలు చేయడం లేదు గదా. మనం 100 మార్లు చెప్పినా చేయరు. ఉదా: నేనే 8 నెలలు పాడు చేసాను. ఈ 8 నెలలలో నాకు తెలియకనే పుణ్యం పెరిగి పారాయణ, పూజ చేసాను.

ప్ర 2. స్వప్రయత్నం ఎందుకు?

ఆన్సర్: నీ ప్రయత్నం సఫలమైతే ఆనందంతో గంతులు వేయకు. విఫలమైతే క్రుంగిపోకు. విఫలమైనప్పుడు ఆ విధంగా ఆర్థికంగానూ, శారీరక శ్రమ ద్వారానూ మన కర్మ క్షాళన అయిందని భావించాలి గానీ క్రుంగిపోవడం విజ్ఞుల లక్షణం కాదు.

ప్ర 3. భక్తుడు (నగేష్): అన్నీ ముందు నిర్ణయానుసారమే జరుగుతాయంటే మరి సద్గురువుల అనుగ్రహం కూడా అంతేనా?


శ్రీ సార్ ఆన్సర్: అనుగ్రహం ఎప్పుడూ ఉంటుందట. (అనుగ్రహం విషయంలో) ముందు నిర్ణయం, వెనుక నిర్ణయం అంటూ లేదు. ఆ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అనుగ్రహం మనకు దక్కకుండా మన అహం అనే గొడుగు అడ్డుందంటారు. నీకు ప్రస్తుతం ఉద్యోగం రాలేదని అనుగ్రహమే లేదని అనుకొనడం గొప్ప అజ్ఞానం. మనకెప్పుడు ఏది మంచిదో అది చేస్తారుగానీ మనం కోరినవన్నీ కాదు కదా?

ప్ర 4. కేవలం అనుగ్రహం నమ్మక ముంటేనే వస్తుందా? లేకపోతే రాదా? ఏ బేసిస్ మీద నమ్మాలి?

ఆన్సర్: 3. అనుగ్రహము <--- 2. నమ్మకము <-- 1. పుణ్యము. పుణ్యముంటే నమ్మకమొస్తుంది. అనుగ్రహం కల్గుతుంది. చూచి నమ్మిన వారికంటే చూడక నమ్మినవారు ఘనులు అన్నారు క్రీస్తు. చూడక నమ్మేవారికి బేసిస్ అక్కరలేదు. పుణ్యాన్ని బట్టి సింపుల్ గా నమ్మేస్తారు.

**శ్రీ భరద్వాజ మాస్టారి తో - సన్నివేశం 2**

ధ్యానంలో మాస్టారు, వారి సంభాషణ రీల్ తిరిగసాగింది.


మా గ్రామంలో రామ మందిరంలో సత్సంగం చేయమని పదే పదే చెబుతున్నారు. సార్ నాకు పుస్తక జ్ఞానం లేదు. దానికి తోడు తెలిసింది ఆచరించలేను. సత్సంగం చేయలేను సార్, అంటే వారన్నారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

"ఆచరించగలిగితే సత్సంగం ఎందుకు? అందరినీ అనుగ్రహించడమే. అలా అనుగ్రహించేందుకు ఆచరణ, ఆచరణ కొరకు సత్సంగం ఎంతో అవసరం. నీవు ఒక్కడివే పారాయణ చేసేటప్పటి కంటే పదిమంది ఎదుట బాబా లీలలు చెప్పుకునేటప్పుడు నీ హృదయానికి నీవే ఘాటుగా సుత్తి దెబ్బ కొట్టుకోవడం జరుగుతుంది. గనుక మనకు ఆచరణ కుదరాలంటే సత్సంగం చచ్చిన దాకా చేయవలసిందే." అందరూ అంతేనా సార్? అని అనక ముందే మాష్టారు అందుకున్నారు.

"శ్రీ సాయి, శ్రీ స్వామి, శ్రీ స్వామి సమర్థులతో మనం పోల్చుకోకూడదు. నేను చేస్తున్నది కూడా అదే. విద్యానగర్ రాగానే బాబాను ప్రార్థించింది సత్సంగం కొరకే. ఒక్కడవే పారాయణ చేస్తుంటే అంత తీవ్రంగా దెబ్బ తగలదు. దెబ్బ తీవ్రంగా తగలనిదే మన సంస్కారాలు మారవు." "ఇక పుస్తక జ్ఞానం లేదంటావా - అది నీవు ఎన్ని పుస్తకాలు చదివినా రాదు. సాయినాధుల అనుగ్రహంతో సర్వం సిద్ధిస్తుంది. సత్సంగం చేసి చూస్తే నీకే తెలుస్తుంది అన్నారు." అది అక్షరాల నిజం.


**శ్రీ రమణ భగవాన్ తో - సన్నివేశం 3**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

"భగవాన్ ఇట్లా బోధించారు – "మనుష్యులు శతకోటి ప్లానులు వేస్తూ వుంటారు అవి స్వయంగా ఫలించవు. దేవుని అనుగ్రహం చేతనే ఫలిస్తాయి. కనుక ఉత్తమ భక్తుడు అసలు ప్లానులు వేయడు"

ఈ మహార్థం నా హృదయగతం కాలేదు. తిరుగుబోతైన నా మనస్సును అదుపు చేయలేకపోతున్నాను. "ఓ భగవాన్! అసాధారణమైన ఓ మహా గురూ, నీవు బోధించిన మహోన్నతమైన మార్గాన్ని అనుసరించలేక పోతున్నాను. ఓ ప్రభూ, గురుదేవుడా! నన్ను ఉద్ధరించవా? ఈ జన్మలో కాని, వచ్చే జన్మలో కాని నీవు తప్ప నాకు గతెవ్వరు? సహాయకులెవ్వరు? నన్ను ఏమి చేయదలచుకొన్నావు? నీ నిజమైన వినోదం ఏమిటి ? ఇట్లా హింస పడుతుంటే చూడటమా? లేక నన్ను రక్షించటమా? ఇది నాకు చాలా క్రూరమైన క్రీడగా కనపడుతోంది. ఓ నా గురుమూర్తీ ఇది నీకు న్యాయం కాదు". ఇట్లా నా ఆవేదనాగ్నితో నిండిన నా ప్రార్ధన ముగిసింది. భగవాన్ గంభీరులై రెండు మూడు నిముషాలు ఉండి , అవధి లేని అనుగ్రహంతో ఇట్లా అనుగ్రహించారు.


**"నా శయ్యరేన్, ఇల్లే నీ "సరెండర్" - పణ్ణిపట్టు సుమ్మా ఇరుక్కవేండియమ నానే"**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**దీనికి తెలుగు తాత్పర్యము : నేను చేస్తాను, చెయ్యను. ఇది నీకు సంబంధించినది కాదు. నీవు చేయవలసినదల్లా, శరణాగతి. ఇది, అది అని తలచకుండా మౌనంగా ఉండటమే!**

*పుణ్యకర్మలు, సత్సంగము, శరణాగతి సద్గురు అనుగ్రహానికి మూలము అనీ, సద్గురు అనుగ్రహంతో సర్వము (మేలు, జ్ఞానము, ఆలోచనారహిత స్థితి) సిద్ధిస్తుంది అని ఈ మహనీయుల సన్నిధిలోని సన్నివేశాలు తెలపడం కాదా?*

### మాతృ ప్రేమ


వేణుగోపాల్ గారు డిప్లొమా చేసేటప్పుడు ఒకసారి స్ట్రైక్ జరిగింది. అప్పుడు ఆయన తమ స్వంత ఊరు తలుపూరు వచ్చి ఉన్నారు. అక్కడ ఆయన చదివిన హైస్కూల్ లో డ్రాయింగ్స్ వేసుకుంటూ ఉండేవారు. ఆ సమయంలో సుబ్బరామయ్య సార్ ధునీవాలా దాదా గారి చరిత్ర హిందీలో ఉన్నది తెలుగులోకి తర్జుమా చేస్తున్నారు. తలుపూరులోని ఒక హిందీ పండిట్ (ఎమ్ సి కృష్ణమూర్తి గారు, టి. మల్లిఖార్జున రావు గార్లు) హిందీలో ఉన్న చరిత్ర చదివి తెలుగులో చెపితే సుబ్బరామయ్య సార్ అది వ్రాసుకునేవారు. వేణుగోపాల్ గారు వారికి మంచి నీళ్ళు కానీ, అవసరమైనప్పుడు టీ కానీ తీసుకు వచ్చి ఇచ్చేవారు. ఒకరోజు పని అయ్యేసరికి రాత్రి 10 గంటలు దాటింది. సార్ కలిచేడులో ఉన్న ఇంటికి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

వెళ్లాలంటే 4 కి.మీ. వెళ్ళాలి, అందువలన ఆ రాత్రికి స్కూల్ ల్యాబ్ లో పడుకున్నారు. వేణు గారు కూడా సార్ తో పాటు స్కూల్ లోని ల్యాబ్ లో పడుకున్నారు. అది చలికాలం (డిసెంబర్ లేదా జనవరి). పైగా వారు దుప్పట్లు ఏమి తెచ్చుకోలేదు. వేణుగోపాల్ గారు మధ్య రాత్రి చూసుకుంటే సార్ తన లుంగీని వేణుగోపాల్ గారికి కప్పి ఆయన తమ నిక్కరు మీద పడుకున్నారు. అప్పటికే సార్ కి చలి వలన ఆయాసం ఉండేది. కానీ సార్ తమని నమ్మి వచ్చిన అతని బాధ్యత తమదే అన్న వారి అవ్యాజ ప్రేమను ఈ సంఘటన సూచిస్తున్నది.


వేణుగోపాల్ గారికి సమయం దొరికితే చదువుకుంటూ ఉండేవారు. డిప్లొమా చేరిన తర్వాత కూడా వారి నాన్నగారు ఆయనని చింతకాయలు కోసి తీసుకు రావటానికి తోడుగా తీసుకుని వెళ్లారు. వేణుగోపాల్ గారి నాన్నగారు చెట్టు ఎక్కి చింతకాయలు కోస్తారు. క్రింద పడిన కాయలని వేణుగోపాల్ గారు ఏరి మూట కట్టాలి. వారి నాన్నగారు చెట్టు పైకెక్కి కోసేటప్పుడు క్రింద వున్న వేణుగోపాల్ గారు 'ఏమిటి ఈ జీవితం? ఈ చింతకాయలు కోసుకోవటం, ఏరుకోవటం, చదువుకునే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

భాగ్యం లేదా?' అని మనస్సులో వాపోతున్నారు. ఎదురుగా స్కూల్ క్లాస్ లో ఉన్న సుబ్బరామయ్య సార్ వేణుగోపాల్ గారిని పిలిచి, ఎందుకు చింతకాయ చెట్టు క్రింద ఉన్నారనే విషయం తెలుసుకున్నారు. అదే సమయంలో వేణు గారు తన మనస్సులోని ఆవేదనను చెప్పుకున్నారు. అది విన్న తర్వాత "సర్లే! వెళ్ళు" అని సుబ్బరామయ్య సార్ అన్నారు. ఆ సంఘటన తర్వాత ఎన్నడూ వేణుగోపాల్ గారు చింతకాయలు ఏరవలసిన అవసరం రాలేదు. ఒక్క మాటతో సార్ ఆయన బాధను శాశ్వతంగా నివారించారు. అంతేగాక వేణుగోపాల్ గారు పై చదువులు చదువుకోవటానికి చివరి వరకు సార్ ఎంతో కృషి చేశారు.


డిప్లొమా చివరి పరీక్షలు జరుగుతున్నప్పుడు వేణు గారి దగ్గర డబ్బులు లేక మూడు రోజులు పస్తులుండాల్సి వచ్చింది. ఆ సమయంలో సుబ్బరామయ్య సార్ భరద్వాజ మాస్టారి దర్శనానికి విద్యానగర్ లో దిగి మాస్టారి ఇంటిలో అడుగు పెట్టబోతుంటే భరద్వాజ మాస్టారు సుబ్బరామయ్య గారితో "సుబ్బరామయ్యా! నువ్వు అర్జెంట్ గా ఒక పని చెయ్యాలి. గూడూరులో వేణు ఎలా ఉన్నాడో చూసి రా!" అని చెప్పారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి


వెంటనే సుబ్బరామయ్య గారు గూడూరుకి వెళ్ళేసరికి వేణుగారు తన రూమ్ లో లేరు. భరద్వాజ మాస్టర్ గారు చెప్పారు కాబట్టి సార్ వేణుగోపాల్ గారు ఎక్కడ ఉన్నారు వెతకాలని తమకు తెలిసిన గూడూరు స్కూల్ హెడ్ మాస్టర్ ఇంటికి వెళుతున్నారు. స్కూల్ హెడ్ మాస్టర్ ఇంటికి అవతల మూడవ ఇంటి బయట (తన ఫ్రెండ్ రూము దగ్గర) మంచం మీద పడుకున్న వేణు గారిని సార్ చూసి విషయం తెలుసుకుని, ఆయనను రూమ్ కి తీసుకు వెళ్లారు. అక్కడ కరెంట్ లేకపోతే సార్ తమతో పాటు తెచ్చుకున్న కొవ్వొత్తి, అగ్గిపెట్టె తీసి వెలిగించి తాము తెచ్చుకున్న పులిహోర పెట్టారు. తర్వాత 50 రూపాయలు ఇచ్చి హోటల్ లో తినమని చెప్పి పరీక్షలు అయిన తర్వాత ఇంటికి వెళ్లకుండా విద్యానగర్ మాస్టర్ గారి దగ్గరకి రమ్మన్నారు. వేణుగారు అలానే మాస్టర్ దగ్గరకి వెళ్ళి అక్కడ మందిర నిర్మాణంలో పని చేస్తూ అక్కడే 50 రోజులు ఉన్నారు. ఆ సేవ చేయటం ద్వారా ఆయన ఖర్మను తీసేశారు అనిపించింది. ఎందువలన అంటే తర్వాత జీవితం ఎంతో సుఖమయం అవటమే గాక సార్థకమైనది. వీరు కాలాంతరంలో NTPC లో చీఫ్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ఇంజనీర్ గా పనిచేసి ఈ మధ్యనే రిటైర్ మెంట్ తరువాత గొలగమూడిలో సార్ సేవలో స్థిరపడ్డారు.


---


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## మహా సమాధి


2017 ఏప్రిల్ ఎనిమిదో(8) తారీఖున గొలగమూడి శ్రీ సాయి మాస్టర్ విద్యాలయం ఆన్యువల్ day ఫంక్షన్ కి శివకుమారి టీచర్ గారు వచ్చారు. ఆ రోజు సాయంత్రం సార్ కి పాద పూజ చేశారు. ఆ రోజు రాత్రి శివకుమారి టీచర్ గారు గుంటూర్ కి బస్సులో బయలుదేరారు. ఏప్రిల్ 9 వ తారీఖు తెల్లవారుఝామున బస్సులో కునుకు పట్టింది. అప్పుడు స్వప్నం వచ్చింది. ఆ స్వప్నంలో సార్ ని నాలుగు వైపులా పట్టుకుని ఎత్తి పూలు జల్లుతున్నట్లు వచ్చింది. గుంటూర్ లో ఇంటికి చేరుకున్న తర్వాత నాగలక్ష్మికి (ప్రసాద్ భార్య) ఫోన్ చేసి ఆ విషయం చెప్పి, అంతకు ముందు ఒక మహనీయుడు సమాధి చెందే ముందర కూడా ఇలానే స్వప్నం వచ్చింది, కొన్ని రోజులకి సమాధి అయ్యారు అందువలన ఈ రోజు ఉదయం వచ్చిన కలను బట్టి సార్ త్వరలో సమాధి అవుతారని బాధ పడింది. ఆమెకు స్వప్నం వచ్చిన రెండు నెలల తర్వాత అంటే జూన్ 9 వ తారీకు 2017 న (జ్యేష్ట పౌర్ణమి శుక్రవారం) సార్ సమాధి అయ్యారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


సార్ తమ శరీరం చాలించటానికి ఒక వారం ముందర (2017 జూన్ 2) గురువారం సాయంత్రం స్నానం చేయించిన తర్వాత కోటేశ్వరరావుతో (కోటితో) సార్ మాట్లాడుతూ "వారం తర్వాత ఉండను" అని ఒకసారి, "వారం తర్వాత ఉండను" అని మరొకసారి చెప్పి "ఎవరితోను చెప్పవద్దు" అని అన్నారు. కోటికి సార్ అన్న మాటలు పూర్తిగా అర్ధం కాలేదు. సార్ చెప్పవద్దు అన్నారు కాబట్టి అతను ఎవ్వరితోను చెప్పలేదు. ఒక రోజు రాత్రి అతనికి కలలో ఒక దివ్య దర్శనం అయ్యింది. ఆ కల ఈ విధంగా ఉంది "శ్రీ సార్ వాళ్ళ ఇంటి వద్ద ఎందరో గుమిగూడి ఉన్నారు. షామియానాలు వేసి ఉన్నాయ్. సార్ వాళ్ళ ఇంటి దగ్గరకు అందరిని తోసుకుంటూ వెళుతుంటే కొందరు అక్కడ ఏడుస్తూ ఉన్నారు. లోపల చూస్తే సార్ కూర్చొని నవ్వుతూ **"వీళ్ళంతా పిచ్చి వాళ్ళు. ఏమిటి వీళ్ళు అందరూ ఏడుస్తున్నారు? నేనెక్కడిపోయాను. ఇక్కడే ఉన్నాను కదా!"** అంటున్నారు. మరు రోజు ఉదయం బయలుదేరి కోటేశ్వరరావు వారి బంధువుల ఇంటికి వెళ్ళవలసి గొలగమూడి విడిచి వెళ్ళారు. వారం గడిచింది. శుక్రవారం రోజు ఉదయమే సార్ చెప్పినది ఏమవుతుందో చూడాలనే ఉత్సుకతతో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

గొలగమూడి బయలుదేరుతుండగా పాబోలు వేంకటేశ్వర్లు వద్ద నుండి సార్ కు బాగోలేదని ఫోన్ వచ్చింది. వెళ్లి చూస్తే సార్ చెప్పినట్లే ఆయన శరీరం చాలించారు అని తెలిసింది. పూర్తి స్పృహతో, ఎరుకతో సార్ తనువు చాలించారు అనటానికి ఇది ఒక నిదర్శనం.

---

**మహా సమాధి**

2017 ఏప్రిల్ ఎనిమిదో తారీఖున గొలగమూడి శ్రీ సాయి మాస్టర్ విద్యాలయం ఆన్యువల్ day ఫంక్షన్ కి శివకుమారి టీచర్ గారు వచ్చారు. ఆ రోజు సాయంత్రం సార్ కి పాద పూజ చేశారు. ఆ రోజు రాత్రి శివకుమారి టీచర్ గారు గుంటూర్ కి బస్సులో బయలుదేరారు. ఏప్రిల్ 9 వ తారీఖు తెల్లవారుఝామున బస్సులో కునుకు పట్టింది. అప్పుడు స్వప్నం వచ్చింది. ఆ స్వప్నంలో సార్ ని నాలుగు వైపులా పట్టుకుని ఎత్తి పూలు జల్లుతున్నట్లు వచ్చింది. గుంటూర్ లో ఇంటికి చేరుకున్న తర్వాత నాగలక్ష్మికి (ప్రసాద్ భార్య) ఫోన్ చేసి ఆ విషయం చెప్పి, అంతకు ముందు ఒక మహనీయుడు సమాధి చెందే ముందర కూడా ఇలానే స్వప్నం వచ్చింది, కొన్ని రోజులకి సమాధి అయ్యారు అందువలన ఈ రోజు ఉదయం వచ్చిన కలను బట్టి సార్

త్వరలో సమాధి అవుతారని బాధ పడింది. ఆమెకు స్వప్నం వచ్చిన రెండు నెలల తర్వాత అంటే జూన్ 9 వ తారీకు 2017 న (జ్యేష్ట పౌర్ణమి శుక్రవారం) సార్ సమాధి అయ్యారు.


సార్ తమ శరీరం చాలించటానికి ఒక వారం ముందర (2017 జూన్ 2) గురువారం సాయంత్రం స్నానం చేయించిన తర్వాత కోటేశ్వరరావుతో (కోటితో) సార్ మాట్లాడుతూ "వారం తర్వాత ఉండను" అని ఒకసారి, "వారం తర్వాత ఉండను" అని మరొకసారి చెప్పి "ఎవరితోను చెప్పవద్దు" అని అన్నారు. కోటికి సార్ అన్న మాటలు పూర్తిగా అర్థం కాలేదు. సార్ చెప్పవద్దు అన్నారు కాబట్టి అతను ఎవ్వరితోను చెప్పలేదు. ఒక రోజు రాత్రి అతనికి కలలో ఒక దివ్య దర్శనం అయ్యింది. ఆ కల ఈ విధంగా ఉంది "శ్రీ సార్ వాళ్ళ ఇంటి వద్ద ఎందరో గుమిగూడి ఉన్నారు. షామియానాలు వేసి ఉన్నాయ్. సార్ వాళ్ళ ఇంటి దగ్గరకు అందరిని తోసుకుంటూ వెళుతుంటే కొందరు అక్కడ ఏడుస్తూ ఉన్నారు. లోపల చూస్తే సార్ కూర్చొని నవ్వుతూ **"వీళ్ళంతా పిచ్చి వాళ్ళు. ఏమిటి వీళ్ళు అందరూ ఏడుస్తున్నారు? నేనెక్కడిపోయాను. ఇక్కడే ఉన్నాను కదా!"** అంటున్నారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

మరు రోజు ఉదయం బయలుదేరి కోటేశ్వరరావు వారి బంధువుల ఇంటికి వెళ్ళవలసి గొలగమూడి విడిచి వెళ్ళారు. వారం గడిచింది. శుక్రవారం రోజు ఉదయమే సార్ చెప్పినది ఏమవుతుందో చూడాలనే ఉత్సుకతతో గొలగమూడి బయలుదేరుతుండగా పాబోలు వేంకటేశ్వర్లు వద్ద నుండి సార్ కు బాగోలేదని ఫోన్ వచ్చింది. వెళ్లి చూస్తే సార్ చెప్పినట్లే ఆయన శరీరం చాలించారు అని తెలిసింది. పూర్తి స్పృహతో, ఎరుకతో సార్ తనువు చాలించారు అనటానికి ఇది ఒక నిదర్శనం.

## నిత్య సత్యులు శ్రీ సార్

(గూడూరు) నందకుమార్ గారి భార్య ( హేమలత ) తమ హై స్కూల్ లో సుబ్బరామయ్య సార్ స్టూడెంట్. ఆమెకు పెళ్లి అయినా తర్వాత కూడా గొలగమూడికి వచ్చి సార్ ని దర్శించుకుని వెళ్లేవారు. ఒకసారి ఆమెకు కాళ్ళ, మోకాళ్ళ నొప్పులు ఉంటే సార్ ఆమెను మొదట రోజూ గొలగమూడికి వచ్చి శ్రీ వెంకయ్యస్వామి దర్శనం చేసుకొని ప్రదక్షిణలు చేయమన్నారు. ఆమె సార్ తో గూడూరు అవతల పల్లెటూరు నుండి రోజూ రావటం కష్టమంటే వారానికి ఒకసారి రమ్మన్నారు. ఆమె సార్ చెప్పినట్లు

వారం వారం స్వామి దర్శనం చేసుకునేది. కొన్ని వారాల కల్లా ఆమె నొప్పులు తగ్గిపోయాయి. సార్ చెప్పిన స్ఫూర్తితో ప్రతిరోజూ తమ ఇంట్లోని తులసి కోట చుట్టూ ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల మధ్య ప్రదక్షిణలు చేసేవారు. కొన్ని నెలల తర్వాత అనారోగ్యమై మంచం పట్టారు. డాక్టర్లకు రోగం అంతుబట్టలేదు. ఇంక ఆమె చనిపోతారని డాక్టర్లు చెప్పేసారు. అప్పుడు నందకుమార్ గారు శ్రీ దత్తాత్రేయునికి మనస్సులో “నువ్వు చచ్చిన వారిని బ్రతికించావు, నా భార్యను బ్రతికించలేవా” అని వేడుకుని శ్రీ గురు చరిత్ర పారాయణ చేశారు. ఒక రోజు మధ్యాహ్నం ఆమెకు కలలో వారింట్లో వున్న భరద్వాజ మాస్టారు పటంలో నుండి భరద్వాజ మాస్టారు వస్తూ ఆమె పడుకున్న మంచం దగ్గరకు వచ్చి ఆ మంచం మీద పడుకున్నారు. ఆ రోజు నుండి ఆమె ఆరోగ్యం బాగుపడి కోలుకుంది. ఆమెకు ఇప్పటికీ ఆమె చేసిన ప్రదక్షిణలు ఆమెను రక్షించాయని చెపుతుంది.


సుబ్బరామయ్య సార్ సమాధి అవటానికి ముందు నుండి ఆమెకు సార్ తర్వాత వారసులు (ఆధ్యాత్మిక) ఎవరు అనే సందేహం మనస్సులో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఉండేది. ఒకరోజు ఆమెకు స్వప్నంలో ఒక పెద్ద స్కూల్ బిల్డింగ్ ఆవరణలో తన స్నేహితులు ‘సుబ్బరామయ్య అయ్యవారు (సార్) అక్కడ ఉన్నారు, పోయి దండం పెట్టుకో’ అని చెప్పారు. ఆమె సార్ దగ్గరకి వెళ్లి కాళ్లకు నమస్కారం చేసుకుని (తెలియకుండానే కళ్లనీరు కారుతుండెను) పైకి చూసే సరికి సార్ ముఖం కాకుండా వెంకయ్య స్వామి ముఖం కనపడింది. వెంకయ్యస్వామి లాగా పోయేదెక్కడికయ్యా! సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఇక్క ఉండేది కదయ్యా! అన్నట్లుంది.

**మహా సమాధి అనంతరం లీలలు**


శ్రీ సుబ్బరామయ్య సార్ సమాధి చెందిన రెండవ రోజు సార్ సమాధి కార్యక్రమం అయిన తరువాత అచ్చటివారు 13వ రోజు ఏమి చేయాలో నిర్ణయించారు. సార్ కి మనము పిల్లలుగా ఏమి చేయాలా అనే ప్రస్తావన వచ్చింది. సాయి సుబ్రహ్మణ్యం మరురోజు ప్రయాణం చేస్తూ గురుబంధువు నగేష్ తో సంభాషణలో "సార్ మనల్ని సొంత బిడ్డలలాగా చూసారు, మనకు తండ్రి కంటే ఎక్కువ కదా సార్ సమాధి అనంతరం మహాత్ములకు ఏ కార్యం చేస్తే బాగుంటుంది" అని కొంత చర్చ జరిగింది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

మనస్సులో తండ్రి ఉత్తమగతుల కోసం కుమారులు చేసే క్రియలు ముఖ్యమని భరద్వాజ మాస్టర్, సార్ చెప్పినది (శివనేశన్ స్వామి మాటలు) గుర్తుకు వచ్చి రోజూ ఏదో కొంచెమైనా సార్ కు చేయాలనిపించింది. ఆ రోజు రాత్రి సాయి సుబ్రహ్మణ్యం కలలో "ప్రాణం లేకుండా ఉన్న సార్ కు స్నానం చేయించడానికి కూర్చోబెట్టడం చేస్తున్నారు. అంతలో సార్ శరీరంలోకి ప్రాణం వచ్చి 'ఓం సాయినాథాయ నమః, ఓం గురుదేవ' అని పలుకుతున్నారు. వెంటనే కొంతమంది సార్ కి ప్రాణం వచ్చిందని ఫ్యాన్ తీసుకువస్తున్నారు". ఈ స్వప్న దర్శనంతో ఉత్తమగతికై సామాన్యులకు చేసే క్రియల కన్నా మిలరేపాచరిత్రలో మృత్యువు పై ఘనవిజయం సాధించిన మహాత్ములకు ఉత్తమ లోకాల నుండి వారి ఆశీస్సులు మనకు అందేందుకు కృతజ్ఞతగా చేయవలసిన పూజ, నిత్య నైవేద్యం (ప్రతి పూట) చేస్తే బాగుంటుందనే భావనను సాయి తనకు సార్ ఇచ్చిన ప్రేరణగా భావించాడు.


ఆ ప్రేరణతో సాయి రోజూ లఘు పూజ, సార్ కు ప్రతిపూట నైవేద్యంగా నివేదించటం ప్రారంభించాడు. కొన్ని రోజుల తర్వాత ఆఫీసు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తస్వామి

పని మీద ఒక టూర్ కు వెళ్ళవలసి వచ్చి ఆ ప్రయాణాలలో రెండు మూడు రోజులు శ్రద్ధగా నివేదన చేయలేదు. ఆ తర్వాత రోజు రాత్రి సార్ కలలో "నగేష్ ఒడిలో తలపెట్టుకుని పడుకొని కనిపించారు. సార్ సాయికి ఏదో పనులు వరుసగా ఆదేశించి చేయిస్తున్నారు. ఇంతలో ఒకరెవరో అవధూత లీల గ్రంథాన్ని ఇమ్మని అడిగారు. సాయి 'నేను ఇస్తాను' అన్నాడు కానీ, సాయి సార్ దగ్గరే కూర్చున్నాడు. సార్ అతనిని 'పద పద, ఒప్పుకున్న పని క్షుణ్ణంగా చేయాలి' అన్నారు". మెలకువ వచ్చాక సాయి అనుకున్న లఘుపూజ, మూడుపూటలా నివేదన అతనిని శ్రద్దగా చేయమని సార్ హెచ్చరిస్తున్నారని స్ఫురింపచేసారు. సార్ సమాధి చెందినా నిత్యసత్యులని తెలిపి వారి కృపకు కృతజ్ఞతగా లఘుపూజ, నైవేద్యం చేయటం మొదలుపెట్టించి దానిలో జాప్యాన్ని భౌతికంగా వున్నప్పుడు ఎలా హెచ్చరించేవారో అదే రీతిలో ఇప్పటికీ హెచ్చరిస్తూ నడిపిస్తున్నారు.


సార్ సమాధి అనంతరం అమ్మగారికి వచ్చిన ఎన్నో కలలతో సార్ అనుక్షణం అమ్మగారి తోనూ, మనందరితోనూ ఉన్నారని, వారు మనం చేసేవి చూస్తూ, మనను నడిపిస్తూ ఉంటారని తెలుపుతున్నాయి. సార్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

సమాధి అయిన రెండవ రోజు సార్ గారి భార్యగారికి (అమ్మగారికి) 27 జూన్ 2017 రాత్రి వచ్చిన స్వప్న వృత్తాంతం: ‘’అయ్యవారు పిలుస్తున్నారని చెప్పటం వలన అమ్మగారు సాయి మాస్టర్ నిలయంకి వచ్చారు. అక్కడ సార్ చాలామందితో కలసి పనిచేస్తున్నారు. అమ్మగారిని చూసిన సార్ ఒక వస్తువిచ్చి కడుక్కురమన్నారు. కడిగి తీసుకు వచ్చిన తర్వాత సార్, అమ్మగారు అక్కడ పనిచేసే చిన్నపిల్లవాడిని చూసి నవ్వుకున్నారు. తర్వాత అమ్మగారు సార్ తో ‘ఏడకి పోయావు, ఇంటికి రా’ అన్నారు. సార్ "నాకు ఇచ్చటే బాగుంది, ఇక్కడే ఉంటానన్నారు". భయం వేయదా అని అమ్మగారు అడిగితే అంటే “నాకు భయమేమీ లేద”న్నారు. **సార్ సమాధిలో ఇప్పటికీ, ఎప్పటికీ ఉంటారని అమ్మగారికీ, మనందరికీ తెలపటం కాదా!**

ఈ క్రింది లీలను బట్టి **సార్ అన్నివేళలా అన్నింటినీ గమనిస్తున్నారనీ, అంతేగాకుండా మనల్ని సరైన మార్గంలో నడిపిస్తున్నారని తెలుస్తోంది! శ్రీ సార్ నిత్యసత్యులు.**


దమ్మపేట వాస్తవ్యులు దారా నాగేశ్వరరావు గారు గొలగమూడిలో ఉన్న ప్రతిరోజూ ఉదయం 4 గంటలకు స్వామి సమాధి మందిరం చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. 2017 సం|| ఒక ఆదివారం ఉదయం నిద్ర లేచినా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

మందిరంలో ప్రదక్షిణలు చేయనీయకుండా గేట్లు వేసి ఉంటారని పడుకునే ఉన్నారు. ఆయనకు కలలో "శ్రీ సాయి మాస్టర్ నిలయంలో వుండే తిరుపతయ్య గారు కనపడి ఆయనతో " టైం అయ్యింది. వెళ్లి ప్రదక్షిణలు చేయండి" అని చెపుతున్నాడు. దానికి ప్రత్యుత్తరంగా నాగేశ్వరరావుగారు ఇవాళ ఆదివారం గేట్లు వేసుంటాయి అని చెప్పారు. అంతలోనే సార్ శ్రీ సాయి మాస్టర్ నిలయం లోపల నుండి వస్తూ నాగేశ్వరరావుగారితో **"ఏం అక్కడ (స్వామి గుడి చుట్టూ) చెయ్యలేకపోతే ఇక్కడ (సార్ సమాధి వద్ద) చేయొచ్చు కదా!"** అని సార్ సమాధిని చూపెట్టారు". నాగేశ్వరరావుగారు వెంటనే లేచి సార్ సమాధికి ప్రదక్షిణలు చేసారు. ఈ లీల ద్వారా **"సార్ అందరి హృదయాలలో ఉండి వారు చేసే పనులు సాక్షిగా చూస్తున్నారు, ఏదైనా తప్పు చేయబోతుంటే అదీ ముఖ్యంగా ఒప్పుకున్న పని చేయకపోతే సరి దిద్దుతున్నారు. అంతేగాకుండా స్వామి సమాధి దగ్గర ప్రదక్షిణలు చేయలేకపోతే తమ సమాధికి చేయమని చెప్పటం ద్వారా మనకు సార్ సమాధి స్వామి సమాధి వంటి పవిత్ర ప్రదేశమని తెలిపి, ఆ సన్నిధిని తగు శ్రద్ధతో మన సాధనల ద్వారా సద్వినియోగం చేసుకోమంటున్నారు"** అని తెలుస్తోంది.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

గిరిజ గారు (USA), తన అనుభవాన్ని ఇలా చెబుతున్నారు:

2000 సం|| లో మా వారు వాషింగ్టన్ లో ఉద్యోగం వదిలేసి సియాటెల్ యూనివర్సిటీ లో జాయిన్ అయ్యారు. అక్కడ రీసెర్చ్ చేయడానికి కూడా అవకాశం ఉండటం వల్ల, మావారు డాక్టర్ cum టీచర్ గా పని చేస్తున్నారు. అక్కడ చేరిన అపార్ట్మెంట్లో కొత్త మేనేజర్ ఏదో రూల్స్ మాట్లాడుతూ చాలా హెడ్ఏక్ గా తయారయ్యాడు. ఏ కారణం లేకుండా మమ్మల్ని పదివేల డాలర్లు (సుమారు 7 లక్షల రూపాయలు) కట్టమన్నారు. అలా చెప్పిన తర్వాత ఒకరోజు online సత్సంగం జరుగుతుంటే నేను సార్ తో 'మీరు డబ్బులు తీసుకోండి, కానీ మీరు వాళ్లకి డబ్బులు వెళ్లనివ్వవద్దు' అని మ్రొక్కుకున్నాను. ఆగస్టు 2021 సత్సంగ సభ్యులు మదన్ కుమార్ (సూళ్లూరుపేట) వెంకయ్య స్వామి మందిరానికి దక్షిణ ఇచ్చేవారు ఇవ్వండి, అని వాట్సాప్ లో మెసేజ్ పంపించారు. అది చూసి భగవంతుడు మా కోసం అలాంటి ఏర్పాటు చేశాడా? అనుకొని మేము దక్షిణ సమర్పించుకున్నాము. కొన్ని రోజుల తర్వాత అదే మేనేజర్ మాతో మాట్లాడుతూ ఎందుకు టెన్షన్ పడతారు, మినిమం ఫీజ్ పే చేయండి అది



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

సరిపోతుంది అన్నారు. మేము అలానే చేసాము. పదివేల డాలర్లు పే చేయమని చెప్పిన దానికి చాలా తక్కువ పే చేసి బయట పడ్డాము. ఈ సంఘటనలతో "కర్మ విధ్వంసకాయ నమః" అన్నట్లు వారి కృప మాకు అనుభవం అయ్యేలా చేసారు.

---

2015లో సుబ్బరామయ్య సార్ గారితో ఒకసారి ఫోన్ లో మాట్లాడాను. మాట్లాడుతూ (ఈ సారి ఇండియా వచ్చినప్పుడు) మిమ్మల్ని కలుసుకోవాలని అనుకుంటున్నాను సార్ అంటే, సార్ నవ్వి " అప్పటి దాకా ఉండాలి కదా" అని అన్నారు. తర్వాత 2017 లో సమాధి అయిన తర్వాత అనిపించింది. అంటే సార్ కి ఎప్పుడు శరీరం వదిలేది కూడా తెలుసు అని!


సుబ్బరామయ్య సార్ సమాధి అయ్యాక ఒకరోజు వెంకయ్య స్వామి గ్రంథంలో స్వామి సమాధి అయిన సన్నివేశం చదువుతున్నాను. దాంట్లో స్వామి శరీరం వదిలేసిన తర్వాత కూడా ఆయన శరీరం ఎంతో మృదువుగా, ప్రాణ సహితంగా ఉంది అని చదివాను. ఆ తరువాత కలలో సుబ్బరామయ్య సార్ గారు కనిపించి నన్ను "బాత్రూంకి తీసుకెళ్తావా, అమ్మా!" అని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అడిగారు. మీరు మా నాన్నగారు లాంటి వారు, తప్పకుండా తీసుకు వెళతాను, అని బాత్ రూం కి తీసుకెళ్లి బయటకు వచ్చాను. కొంచెంసేపు తర్వాత సార్ పిలిస్తే సార్ ని బాత్రూం నుండి తీసుకు వచ్చేటప్పుడు సార్ చర్మం స్పర్శ వెంకయ్య స్వామి బుక్ లో వ్రాసినట్లు ఉండటంతో చాలా ఆశ్చర్యపడ్డాను. **సార్ దర్శనం మాత్రమే కాకుండా భౌతికంగా ఉన్న అనుభూతి ఇప్పటికీ ఉన్నది. ఇదంతా సుబ్బరామయ్య సార్ గారి కృప!**


హైదరాబాద్ వాస్తవ్యులు వీరప్రతాప్ గారు ఇలా తెలుపుతున్నారు: సార్ భార్యగారికి (అమ్మగారు) సార్ కలలో కనపడిన విషయాన్ని జూన్ 29వ తేదిన తన భార్యతో చెప్పాడు. ప్రతాప్ భార్య పడుకోబోయే ముందు 'సార్ నాకు దర్శనం ఇస్తారా? అక్కడికి వెళ్లేవారికి మాత్రమే ఇస్తారు కాబోలు' అని మనస్సులో అనుకుంది. రాత్రి కలలో సార్ కనిపించి ఇలా చెప్పారు: **"అక్కడికి వస్తేనే దర్శనం ఇస్తాను అని కాదు, కల్మషం లేని మనస్సుతో ఎవరు ఎక్కడ అనుకున్నా వాళ్ళకు దర్శనం ఇస్తాను. కల్మషం లేని మనస్సు ఎవరికి ఉంటుందో వారికి నా ఆశీర్వాదం ఎప్పుడూ ఉంటుంది.**" తన భవిష్యత్ గురించి భయమేస్తోంది" అని ఆమె అన్నదానికి సార్ ఆమెకు 40సం||లు అప్పుడు, 50సం||లు అప్పుడు, 60సం||లు అప్పుడు ఆమె, ఆమె


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

కుటుంబం ఎలా వుంటారో చూపించి, చూడు ఇక్కడ ఎంత సంతోషంగా ఉన్నారో, ఏమీ దిగులుపడకు అని చెప్పారు. తను ఏమన్నా తప్పు చేసానా అని సార్ ని అడిగితే ఆమె తలమీద చేయి వేసి “ఏం తప్పు చేయలేదు తల్లీ!” అని ఆశీర్వదించారు. సార్ నిత్యసత్యులని ఆమె ఆనందముగా ఉంటుందని తెలిపారు.

సార్ చివరి రోజుల్లో సంవత్సరం పైగా కోటేశ్వరరావు సార్ కు స్నానం చేయించేవారు. సమాధి అనంతరం కూడా రోజూ అభిషేకానికి, ఉదయ హారతికి వచ్చి సార్ ను సేవించుకొన్నారు. 2018 లో మధ్య జరిగిన ఈ క్రింది అద్భుతమైన అనుభవం సార్ ఇప్పటికీ శ్రద్ధతో వారి సమాధిని, వారిని సేవించే వారిపై తమ దృష్టి అంతకంటే ఎక్కువగా నిలుపుతారని తెలుపుతోంది.

2018 మే నెల ఒకరోజు ఒంగోలులో నివసించే తిరుమలశెట్టి నారాయణకి సార్ కలలో కనపడ్డారు. స్వప్న వృత్తాంతం


సార్ : “వాడు వారం రోజులు నుండి రావట్లేదు. నాకు తెలుసు ఎందుకు రావట్లేదో “


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

నారాయణ : ఎవరు సార్?

సార్ : “వాడేరా ఒళ్ళు తుడుస్తాడు కదరా వాడే. నువ్వు అయినా రావచ్చు కదా” అన్నారు.

నారాయణ వెంటనే బయలుదేరి సార్ సమాధి దర్శనం చేసుకున్నాడు. ఎప్పుడూ ఉదయం అక్కడ ఉండే కోటేశ్వరరావు లేకపోయేటప్పటికి, సార్ స్వప్నంలో జరిగిన సంభాషణ అర్థమైంది. కోటేశ్వరరావుకి ఫోన్ చేసి 'ఏం! సార్ దగ్గరకు రావట్లేదు?' అని అడిగితే కోటేశ్వరరావు 'వారం క్రితం కుడి చేయి భుజం పట్టేసింది, నారాయణ! మందులు వాడుతున్నా తగ్గట్లేదు' అని చెప్పారు. నారాయణ తనకు జరిగిన స్వప్న వృత్తాంతం చెప్పాడు. వెంటనే నొప్పి అయినా కోటేశ్వరరావు సార్ అభిషేక సేవకు వెళ్ళటం మొదలు పెట్టాడు. మూడవ రోజుకు ఏ మందులూ లేకుండా నొప్పి తగ్గిపోయింది. ఈ సంఘటన శ్రీ సాయినాధుడు సమాధి అనంతరం దాసగణుకు, జోగ్ కు స్వప్న దర్శనమిచ్చి 13 రోజుల, 40 రోజుల కార్యం చేయించుకున్నట్లు ఉంది. అంటే **సార్ నిర్నిద్రులై ఎవరు సేవ చేస్తున్నారు? ఎవరు ఎప్పుడు ఏమారుతున్నారు? అని ఇప్పటికీ మన అభివృద్ధిని చూడటమే కాక తన ప్రత్యేక పద్ధతిలో సరిచేసి సేవా భాగ్యం కల్గిస్తూ, ఆ సేవ**



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

**ద్వారా అన్ని ఇబ్బందులు తొలగిస్తామని తెలియచేస్తున్నారు. ఓం సన్మాత్రాయ నమః.**


సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ కార్యక్రమాలు ఏవి చేసేటప్పుడైన శ్రీ సార్ కు ముఖతా నివేదించుకొని సార్ ఆశీస్సులు వాచా ఇచ్చిన తరువాతనే మొదలు పెట్టడం సాయి మాస్టర్ ముఖ్య నిర్వాహకులైన వేణుగోపాల్ గారికి అలవాటు. సార్ మొదటి ఆరాధనకు (జూన్ 9, 2018) ఇంకా కొన్ని రోజులు ఉంది. ఆరాధన కార్యక్రమాలు ఎలా జరుగుతాయని వేణుగోపాల్ గారు ఉద్విగ్నతతో ఉన్నారు. అలవాటుగా సార్ కు నివేదించుకొంటున్నా, సార్ మాటగా భౌతికంగా శుభాశీస్సులు పొందలేము కదా? అని వెలితిగా ఉన్నారు. ఒకరోజు ఉదయం స్నానం చేస్తుంటే భౌతికంగా ఉన్నప్పటి సార్ మాటగా హృదయానికి చాలా స్పష్టంగా “**అంతా బాగా జరుగుతుంది**” అని వినపడింది. అంతే వెంటనే వేణుగోపాల్ గారికి మనస్సు ప్రసన్నం అయ్యింది. అలానే అన్ని కార్యక్రమాలు సజావుగా జరిగాయి. ఆరాధనలో అందరూ తమ వీలును బట్టి ఒకటి, రెండు రోజులు ముందర వచ్చి తమ ఇంటిలో పనిలాగా సేవ చేసుకోగలిగారు. సార్ సత్సంగం, పూజ, సార్ తో పాటు సార్ కట్టించిన భవనాల సందర్శనం (చిత్రంగా ఆ రోజు (జూన్ 9)


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

మధ్యాహ్నపు ఎండ చాలా తక్కువై పోయింది!) , భజన, సార్ యొక్క వీడియోలు మొదలైన కార్యక్రమాలలో అందరకీ సార్ తో ఉన్నామనే భావన కలిగింది.


సమాధి అయిన కొద్దిరోజులకు ఒకసారి అమ్మగారు రాత్రి 10:30 నుండి 11:00 గంటలకు అన్నం పెట్టి, బాబాకు దీపారాధన చేసి శేషయ్యకు పెట్టిన తర్వాత అమ్మగారు మరలా తిందాము అనుకున్నారు. అమ్మగారికి ఏమీ చేయలనిపించక బాధగా కుర్చీలో పడుకుంటే సార్ కలలో కనపడి "ఎందుకు ఏడ్చేది? నీవేడుస్తుంటే నేనేం చేసేది? నేను యాడికి పోయాను. వచ్చేసాను" అని మంచంలో పడుకున్నారు. అమ్మగారిని పిలిచి కాలునొప్పి ఎలా ఉందని అడిగి ఒకసారి నొక్కి చూసి, దేవుడికి పెట్టావు కదా! ఇడ్లీ తినేసి పడుకోమని చెప్పారు. మెలకువ వచ్చేసరికి ఇడ్లీ తినలేదని వంటింట్లో ఉందని గుర్తొచ్చింది. **ఇలా మనం చేసే ప్రతి పని చూస్తూ భగవంతునికి చేసే దానిని ప్రోత్సహిస్తూ తను ఆశ్రయించిన వారి చింతను అంతకు ముందులాగానే తొలగిస్తూ ఉన్నారు. నిత్య సత్యులు శ్రీ సార్.**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

మరోసారి అమ్మగారి కమ్మలు పోయాయి. పడుకున్నప్పుడు పడిపోయి ఉంటాయనుకున్నారు. వెతికినా దొరకలేదు. చివరకు సార్ కు విన్నవించుకుంటే మరురోజు ఉదయం వంటిట్లో కనపడ్డాయి.

ఇప్పటికి సార్ సాంగత్య, మధుర స్మృతులను తలచుకుంటూ అమ్మ గారు కళ్ళు చెమరుస్తుండటం అమ్మగారికీ, సార్ కు గల అనుబంధాలను తెలుపుతాయి. **వారి ఆదర్శ జీవితాలు మనకు చక్కటి మార్గదర్శకాలు.**


సార్ తమ దగ్గర ఉన్న భక్తులను ప్రోత్సహించి మహనీయుల లీలలను సేకరింపచేసి ముద్రించేవారు. ముద్రించే ముందర సార్ గ్రంధస్థం చేసి ఎలా వ్రాయాలి, ఏ విషయాలను ఎక్కువ ప్రస్తావించాలి అనేది చెపుతూ ప్రూఫ్ రీడింగ్ చేస్తారు. శ్రీ శ్రీ శ్రీ దర్గాస్వామి భక్తుల లీలలను ప్రసాద్ చే సార్ సంకలనం చేయించారు. రెండవ ముద్రణకు ముందరే సార్ మహా సమాధి చెందారు. 2018 లో ముద్రణకై శ్రీ దర్గాస్వామి ఆశీస్సులు కోసం వెళుతున్నానని ప్రసాద్, వేణు గోపాల్ గారికి చెపితే ఆయన “ఒక కాపీ పుస్తక రూపంలో ప్రింట్ చేయించి దర్గాస్వామి ఆశీస్సులు తీసుకో” మన్నారు. ఆ రోజు రాత్రి ప్రసాద్ కి కల: సార్ వారింటి పెరట్లో ఉన్నారు. ప్రసాద్ ఏదో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

పని మీద ఇంటి ముందరకు వస్తూ "అరెరే సార్ కి ప్రూఫ్ రీడింగ్ చేయమని బుక్ ఇస్తే బాగుంటుందని, వెళ్లి బుక్ ఇచ్చాడు". తర్వాత రోజు ఉదయం నిద్ర లేచిన తర్వాత స్ఫురించినది ఏమిటయ్యా అంటే "ప్రతిసారి సార్ అనుమతి, ఆశీస్సులకై ఒక కాపీ ప్రూఫ్ రీడింగ్ కు మొదట ఇవ్వటం అలవాటు. కానీ **ప్రసాద్ సార్ సమాధి అయ్యారు అనే స్ఫురణలో ఉన్నాడు (అనుకుంటున్నాడు). కానీ ఆయన నిత్యసత్యులనే విషయం మరచిపోయినా సార్ అనంత కరుణతో గుర్తు చేసారు"**. ప్రసాద్ అలానే ఒక కాపీ సార్ సమాధి దగ్గర పెట్టి విన్నవించాడు. సార్ దయ వలన దర్గాస్వామి ఆశీస్సులు కూడా లభించి ఆ గ్రంథం ముద్రితమైనది. కొసమెరుపు ఏమిటంటే, దర్గాస్వామి కొన్ని రోజుల పాటు ఆ గ్రంధాన్ని ప్రతిరోజూ తమ సన్నిధిలో కొంతసేపు ఉన్న భక్తుల చేత సుమారు 20-30 నిముషాలు చదివించి వినిపించుకున్నారు, ఆ రీతిన తమ విశేష ఆశీస్సులు ఇచ్చారు.


జగదీశ్ గారు, మద్రాసు, ఇలా చెపుతున్నారు: 2018 ఏప్రిల్ లో స్కూల్ వార్షికోత్సవానికి వచ్చినప్పుడు అందరూ ఉండమన్నా మా పాపకు స్కూల్ వర్క్ ఉందని రాత్రి బయలుదేరి చెన్నైకి కారులో వెళ్తున్నాము.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అప్పటికే కారు బ్యాటరీ వీక్ గా ఉండటం వల్ల start చేయటానికి తోయవలసి వచ్చింది. అందుకు ఒకసారి స్టార్ట్ అయ్యాక మరల ఆపకుండా నడుపుతున్నాను. సుమారు 80 కిలోమీటర్ల తర్వాత టీ త్రాగుదామని కారుని ఇంజను ఆపకుండా పక్కకు నిలిపాను. టీ త్రాగి వచ్చి చూస్తే కారు వెనుక కుడి వైపున డోర్ లాక్ అవ్వకుండా ఉండటమేగాక, ఎవరో అదృశ్యంగా పట్టుకున్నట్లు పట్టి ఉంది. ఆ డోర్ కి ఆనుకుని మా పెద్ద పాప నిద్ర పోతోంది. 90 కిలోమీటర్ల స్పీడ్ తో వెళ్ళుతున్నా, స్పీడ్ బ్రేకర్ లు ఎన్ని వచ్చినా, టర్నింగ్ లు ఎన్ని తిప్పినా డోర్ రాకపోవటం, మా పాపకు ఏ గండం లేకుండా చేసిన సార్ కి, స్వామికి ఏమి ఇచ్చినా వారి ఋణం తీర్చుకోలేమని తెలుపుతూ సార్ సమాధిని వీలైనంతగా దర్శనం చేసుకుంటారు.


మార్చి 2018 లో వేణుగోపాల్ గారి తమ్ముడు తన స్నేహితుడైన నారాయణతో మాట్లాడుతూ 'సర్లే సార్ ఆరాధనకు వస్తాలే' అని చెప్పాడు. తర్వాత మర్చిపోయాడు. జూన్ 8 వ తారీఖున అతని కలలో సార్ కనపడి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

"ఆరాధనకు వస్తానని మాట ఇచ్చి మర్చిపోయావే ?" అని హెచ్చరించారు. ఆరాధనకు వచ్చి అతను సార్ దర్శనం చేసుకున్నాడు.

శ్రీ సార్ సమాధి అయ్యాక సాయిసుబ్రహ్మణ్యం కి తరచూ స్వప్నంలో శ్రీ సార్ దర్శనం అయ్యేది. ఒక సంవత్సరం అలా అయ్యాక కొన్ని నెలల పాటు సార్ దర్శనం స్వప్నంలో కాలేదు. ఒక రోజు సాయి మనస్సులో శ్రీ సార్ ఈ మధ్య దర్శనం ఇవ్వలేదే! అనుకొని పడుకున్నాడు. ఆ రోజు రాత్రి సాయికి శ్రీ సార్ స్వప్న దర్శనం ఇవ్వటం – స్వప్నంలోనే సార్ కు నమస్కరించు కోవటం జరిగింది. ఇలానే మరోసారి కూడా స్వప్నదర్శనం ఇచ్చారు. **శ్రీ సార్ స్మృతి మాత్ర ప్రసన్నులు అని సమాధి తరువాత కుడా మరల మరల ఎరుక పరుస్తున్నారు.**


అక్టోబర్ 20, 2018 విజయదశమి పండుగ రోజులు. ఒక రాత్రి స్వప్నంలో నేను, ప్రసాద్ ఒక చోట (తిరుచానూరు ప్రదేశం అనుకుంటా) వీధిలో నడుస్తున్నాము. అచట పెద్ద అమ్మవారి ఆలయ ద్వారం కనబడింది, మూసివేయబడి ఉంది అనుకునేంతలో ఎవరో లోపల నుండి తలుపు తెరిచారు. లోపల గర్భ గుడి ద్వారం మూసి ఉంది బయట నుండే దండం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

పెట్టుకుందామని అచట నుండి దండం పెట్టుకుంటే లోపల ద్వారంలో అమ్మవారి దర్శనం అయింది. క్షణాల్లో అమ్మవారి రూపం మారి శ్రీ సార్ గా అచ్చుట దర్శనమిచ్చారు. అలా శ్రీ అమ్మ వారి దర్శనం, శ్రీ సార్ సకల దేవతా స్వరూపముగా దర్శనమిచ్చి ఆశీస్సులు అందించారు.


అక్టోబర్ 30, 2019 పూర్ణిమ ముందు రోజు రాత్రి శ్రీ సార్ స్వామి సమాధి మందిరంలో సాయి శివ తో శ్రీ స్వామివారికి అభిషేకం చేస్తున్నారు. నేను ఇంకా స్నానం చేయకపోవటంతో బయట నుండి చూస్తున్నాను. అంతలో సంపత్ నన్ను పిలిచాడు. సంపత్ శ్రీ సార్ ను ఏదో సందేశం కోరుతూ లెటర్ వ్రాసాడని దాని గూర్చి చెబుతున్నాడు. తర్వాత నేను మరలా సమాధి మందిరం లోకి వెళ్ళేటప్పటికి అభిషేకం పూర్తి అయ్యింది. శ్రీ సార్ బయట కొంత సేపు కూర్చుని వారి సన్నిధి ప్రసాదించారు. ఇది జరిగిన మాసం e-magzine కి శివ మొదటి సారిగా ఎడిటోరియల్ వ్రాయటం శ్రీ సార్ దగ్గర ఉండి e-magzine నడుపుతున్నారు, మన చేత చేయిస్తున్నారు అని, ఈ సేవ స్వామి వారి సమాధి అభిషేకంతో సమానం అని తెలుపుతున్నారు అని అనిపించింది. **శ్రీ సార్ దగ్గర ఉండి మనచే సేవ**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**మంచిపనులు చేయిస్తున్నారు అనేది స్పష్టముగా ఈ అనుభవంతో తెలుపుతున్నారు.**


2019 లో ఒకసారి సాయి కి ఆఫీస్ లో కొందరి భిన్న అభిప్రాయాల వల్ల, దాని ఆలోచన వల్ల నిద్ర సరిగ్గా పట్టక ఆ రోజు 3 గంటలకు మెలకువ వచ్చింది. అప్పుడు పూజ రూమ్ లో పటాల వద్ద కూర్చొని శ్రీ సార్ తో విన్నవించుకుంటూ సందేశం కోసం శ్రీ సార్ లెటర్స్ బుక్ తెరిస్తే అది లాస్ట్ పేజి లోని “శ్రీ భరద్వాజ మాస్టారి రచనలు” అని వరుసగా మాస్టారి రచనలు వున్నాయి. శ్రీ సార్ మాస్టారి రచనలు చదవమంటున్నారు అని అనిపించింది. కాని ఇది చివరి పేజి కదా సంపూర్ణ వాక్యం కూడా లేదు అని మధ్య మరో పేజి తీసాడు. అచ్చట శ్రీ సార్ రాజు కు వ్రాసిన లెటర్ లో పూర్తి వాక్యం తో “మాష్టారి చరిత్రలు, మరల మరల చదువు. పారాయణలు అని తొందర పడవద్దు. వారి రచనలలోని సత్యం హృదయగతం చేయమని ప్రార్ధించు” అని వుంది. శ్రీ సార్ దయతో వారి సందేశం మరింత స్పష్టంగా వెంట వెంటనే అనుమానం లేని రీతిన తెలియ పరిచారు అనిపించింది. శ్రీ సార్ భౌతికంగా ఉన్నప్పుడు సాయి తో ఒక సందర్భంలో నీకు మాష్టారి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

చరిత్రలు అన్నీ ఇంకో రీడింగ్ ఇప్పించాలి అన్నారు కాని, తరువాత ఆ ప్రస్తావన మరల రాలేదు. సార్ సమాధి అనంతర సందేశం వారి పూర్వ ఆదేశాన్ని మరల తెలపడం (దృఢ పరచడం) శ్రీ సార్ నిత్య సత్యులు అని, స్మృతి మాత్రప్రసన్నులు అని తెలుపుతోంది.

ఈ సందర్భము లోనే ఆఫీస్ లో ఒక నిర్ణయం కోసం, "ఇప్పుడు ఉన్న పొజిషన్లో మార్పు కోసం ప్రయత్నం చేయాలా ?" అని శ్రీ సార్ ను (ఫోటో ముందు కూర్చొని) మనసులో ప్రశ్నిస్తే" వెంటనే సమాధానంగా "నీవు అడిగితే ఆ పొజిషన్ లో ఉంచడం జరిగిందా? మరి దాని మార్పు కోసం నువ్వు ప్రయత్నం చేయడం ఏమిటి?" అని హృదయంలో పలికారు, ఆత్మ ప్రేరణాధికారి అయిన ఆ సద్గురు మూర్తి. కొద్ది రోజులలోనే ఆ పరిస్థితులు అన్ని సద్దుకోవటమే కాక ఆ పొజిషన్ లో ఉండి తన కర్తవ్యం నిర్వహించడం వల్ల వాళ్ళ డిపార్టుమెంటుకు ఎంతో లాభం చేకూరింది. **శ్రీ సార్ సమాధి అనంతరం కూడా ఇలా అడుగు అడుగునా వారి సహాయము - సందేశముల తో నడిపిస్తున్నారు.**

కిడ్స్ (చిన్నపిల్లల) సత్సంగంలో శ్రీ భరద్వాజ మాస్టర్ చిన్న పుస్తకాలు చదువుతున్న రోజులవి. ఒక రాత్రి స్వప్నంలో నేను పూజ చేసుకుంటుండగా



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

శ్రీ మాస్టారు తెల్ల పంచ కట్టుతో వచ్చారు. శ్రీ మాస్టారికి నమస్కరించిగా ఆశీస్సులు ఇచ్చారు. ఇలా కిడ్స్ సత్సంగం లో మాస్టారి పుస్తకం చదువుకుంటూ ఉంటే, ప్రార్ధన లేకుండానే సత్సంగానికి వారి ఆశీస్సులు ప్రసాదించారు. సర్వజ్ఞులు, నిత్య సత్యులు శ్రీ మాస్టారు.


అలానే కిడ్స్ (చిన్నపిల్లల) సత్సంగంలో వెంకయ్య స్వామి వారి పుస్తకం అయ్యాక శ్రీ దర్గాస్వామి వారి పుస్తకం చదువుకుందామని అనుకున్నాము. సరిగ్గా సమయానికి (ముందురోజు రాత్రి) శ్రీ దర్గా స్వామివారు ఆశీస్సులు అందించిన విధానం ఇలా ఉంది: నేను, ప్రసాదు ఒకచోట ఉన్నాము. రాత్రి కావస్తోంది. శ్రీ దర్గాస్వామివారు అక్కడికి ఒంటరిగా వచ్చారు. స్వామికి నమస్కరించి మాట్లాడుతుండగా ప్రసాదు ఆ పక్క ఇంటికి వెళ్లి ఒక మంచం తీసుకువచ్చి వేసాడు. స్వామి ఆసీనులయ్యారు. కొందరు భక్తులు వచ్చారు. నేను అన్నం మొదలగునవి సమకూర్చుటకు వెళ్ళటం జరిగింది. వస్తుంటే శ్రీ దర్గా స్వామి వారు దారిలో మరలా ఎదురొచ్చారు. స్వామివారికి పాద నమస్కారం చేసుకోలేదే! (ఛాన్స్ పోయింది) అనుకుంటూనే స్వామికి వారిచ్చిన స్వప్న దర్శనం గురించి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

చెబుతున్నాను. స్వామివారు ఆశీస్సులు ఉన్నాయి అన్నారు. ఈరీతి దర్గా స్వామి వారి పుస్తక పఠనానికి వారి ఆశీస్సులు ప్రసాదించారు.


బెంగళూర్ వాస్తవ్యులు ప్రసాద్ ఇలా తెలుపుతున్నారు. సార్ తనను ఉల్లిపాయలు తినొద్దు అని 2014 సం||లో చెప్పియున్నారని, అప్పటినుండి తను తినకూడదు అని అనుకున్నా దాని మీద వ్యామోహంతో ఇంట్లో వాళ్ళు ఎప్పుడైనా చేసినప్పుడు లేక ఇతర సందర్భములలో నెలకు రెండు మూడు సార్లు ఉల్లిపాయ తినటం జరిగేది. సార్ సమాధి చెందిన తర్వాత కూడా తింటూ సార్ మాట ఆచరించ లేకపోతున్నానే అని బాధపడడం జరిగేది. కానీ చిత్రంగా 2019 జులై - ఆగస్టు నుంచి తను ఇంక ఉల్లిపాయ తినకుండా ఉండాలి అని చెప్పి నిర్ణయించుకొన్నారు, అప్పటినుండి ఆ నియమము సహజ సిద్ధమైపోయింది. ఉల్లిపాయ మీద వ్యామోహం లేకుండా పోవటం అనేది సార్ యొక్క కృపయని! ఇలానే సార్ బంగాళదుంపలు కూడా తనను తినవద్దని (2014 లో) వాటి వల్ల పెద్ద వయస్సులో మోకాళ్ళ నొప్పుల ఇబ్బంది వస్తుంది అని చెప్పారు. చాలా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

చిత్రంగా 2019 లోనే అతనికి బంగాళదుంపలు తినటం మానేయటం జరిగింది.


ప్రసాద్ 28 నవంబరు 2019 న బెంగళూరు నుండి హైదరాబాదు బయలుదేరాడు. తర్వాత రోజు ప్లాన్ ప్రకారం తన పిన్ని వాళ్ళ ఇంటికి వెళ్లి ఒక కాన్ఫరెన్సుకి వెళ్ళాలి. ఉదయం పూట సమయం సరిపోదు కానీ నాంపల్లి బాబా దగ్గరికి వెళితే బాగుంటుంది అనుకున్నారు. ఇంటి నుండి బయలుదేరే ముందు సార్ కి నమస్కారం చేసి మీ సేవ చేసేటట్లు అనుగ్రహించండి అని ప్రార్థన చేసాడు. అతను గంట 20 నిమిషాల ముందుగా రైల్వే స్టేషన్ కి బయలుదేరినా ట్రైన్ వెళ్ళిపోయింది. అప్పటికప్పుడు బస్సు టికెట్ రిజర్వేషన్ చేసుకుని హైదరాబాద్ లో స్నేహితుడైన రామకృష్ణ వాళ్ళింటికి వెళ్ళాడు. అక్కడి నుండి నాంపల్లి బాబా సమాధి మందిరం ఒకటిన్నర కిలోమీటర్ల దూరం మాత్రమే. నాంపల్లి బాబా సమాధి మందిరాన్ని దర్శనానికి వెళుతూ రామకృష్ణ రూమ్ లో ఉన్న ధునీవాలా దాదా గారి చరిత్ర గ్రంథం తీసుకెళ్లాడు. అక్కడ పూజారి అప్పారావు గారు ప్రసాద్ చేతిలో ఉన్న పుస్తకం చూసి 'ఇవాళ ధునీవాలా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

దాదా గారి సమాధి చెందిన రోజు. పొద్దున్నే అనుకుంటున్నాను ఈ రూపంలో ఆయన వచ్చేసారు అని చెప్పి పుస్తకం తీసుకుని కళ్ళకద్దుకుని, ఆ రోజు సుధీంద్రబాబు గారి సమాధి చెందిన రోజు కూడాను' అని చెప్పారు. అట్లా ఇద్దరు మహనీయులు సమాధి చెందిన రోజు నాంపల్లి బాబా గారి దర్శనం చేసుకోవటం తన యొక్క అదృష్టమని, అంతేకాకుండా ఆ రోజు సాయంత్రం శ్రీ భరద్వాజ మాస్టర్ గారి సతీమణి దర్శనానికి వెళ్లి అక్కడ కొంచెం సేపు ఉండటం సార్ యొక్క కృప వల్ల మాత్రమే సాధ్యమైనదని సార్ కి మనస్ఫూర్తిగా నమస్కారములు తెలుపుతున్నాడు.

2019, ఆగస్టు ఎనిమిదో తారీఖున తెల్లవారుజామున 4:30 కి ప్రసాద్ నిద్ర లేచి వాలు కుర్చీలో కూర్చొని స్వామి వంక చూస్తూ మరలా నిద్రలోకి జారిపోయాడు. కలలో ప్రసాద్ రెడీ అయ్యి సార్ దగ్గరికి వచ్చాడు. సార్ అతనితో **అవధూత లీల చదువు** అని చెప్పారు. అతను సార్ కూర్చున్న వెనకాల గదిలోకి వెళ్లి వెతికితే అక్కడ పుస్తకం కనబడలేదు. వెంటనే ప్రసాద్ కు నిద్ర నుంచి మెలకువ వచ్చింది. అవధూత లీల తీసుకుని చదవడం స్టార్ట్ చేశాడు. అంటే ఆగస్టులో వెంకయ్య స్వామి ఆరాధన ఉంది. దానికి



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

ముందర స్వామి చరిత్ర పారాయణ చేయడం మంచిది అని సార్ చెప్పినట్లు ఉంది. సార్ గుర్తు చెయ్యక పోతే  ప్రసాద్ పారాయణ చేసేవాడు కాదు. కానీ సార్ అనంత కృపతో ప్రసాద్ కు ఆరాధన ముందు ఏమి చేయాలో అది నేర్పిస్తున్నారు.

పొత్తూరి వెంకటేశ్వర రావు (హైదరాబాద్) భార్య స్కూటర్ ని ఇంటి బయట పార్క్ చేసి తాళం తీసుకోవటం మర్చిపోయింది. తర్వాత రోజు తాళాలు కనపడక పోయేసరికి ఆమెకు భయమేసి సార్ కి నమస్కరించి మీరే రక్షించాలి అని చెప్పుకుని స్కూటీ దగ్గరకు వెళ్ళి చూస్తే అక్కడ తాళాలు లేవు. వెతుకుతూ ఉంటే ఎదురింటి గోడమీద స్కూటీ తాళం ఉన్నది.


వెంకటేశ్వరరావు 2019 సం||లో ఒక రోజు హాఫ్ డే లీవ్ పెట్టారు. అప్పుడు ఆయన ముఖ్యంగా రెండు పనులు చేయాలి. అవి  ఏమిటి అంటే 1. పేపర్ వాల్యుయేషన్ చేయాలి 2. ఇంకోటి పేపర్ మోడరేషన్ చేయాలి అంటే ఇంకొకరు డిజైన్ చేసిన పేపరును రివ్యూ చేసి దాన్ని కరెక్ట్ చేయాలి. సామాన్యంగా అలా చేయటానికి మూడు రోజులు టైం ఉంటుంది. కానీ ఈ రెండు పనులలో  ఏమి చేయాలని చీట్లువేస్తే పేపరు మోడరేషన్ చేయమని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

వచ్చింది. తను వెళ్ళి సార్ మోడరేషన్ చేయమని చీట్ల ద్వారా చెప్పారని పూర్తిచేయడం జరిగింది. కాని అంతకు ముందు రోజు కాలేజీలో ఒక కొత్త సర్క్యులర్ వచ్చింది. దాంట్లో ఒక్క రోజులో పేపర్ మోడరేషన్ (సింగిల్ సిట్టింగ్) లో చేయాలి అని చెప్పి, ఆ విధముగా చేయని వాళ్ళకి మెమో ఇచ్చారు. అంటే మన వెన్నంటి వుండి ఎంతో సూక్ష్మమైన విషయాలలో కూడా నడిపిస్తున్నారని అని తెలుస్తోంది. అట్టి **సద్గురువుపై ప్రతి (చిన్న) విషయానికీ ఆధారపడటమే మన ఉద్ధరణకు, వారి కృప అనుభవించుటకు కావలసినది.**


వెంకటేశ్వరరావు గారు సార్ దగ్గర చీట్లు పెట్టి ఆ ఆజ్ఞల ప్రకారం 2019 లో ఇల్లు కట్టిస్తున్నారు. చాలా రోజుల పాటు అనుకున్న విధంగా కట్టుబడి జరగట్లేదు. దాన్ని చూసి వెంకటేశ్వరరావు గారు సార్ పటం దగ్గర 'ఏమిటి సార్! మీరు చెప్పినట్లు చేయిస్తుంటే కూడా పని సరిగ్గా జరగట్లేదు' అని వాపోయాడు. తర్వాత సోమవారం వస్తామన్న బేలుదారు శుక్రవారం వచ్చి ఆదివారం కూడా పనిచేస్తూ ఒక వారం లోపల అంతకు ముందు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

జరగని పని కూడా పూర్తిచేశాడు. దానితో సార్ నిత్య సత్యులు అని వెంకటేశ్వర రావుకు ధృడపడింది.

చెన్నైలో వుండే శేషు కృష్ణ గారు 2019 నవంబర్ నెలలో శ్రీ గురుచరిత్ర పారాయణ చేశారు. పూర్తయిన రోజు రాత్రి సార్ కలలో కనపడి "శేషుకృష్ణ, ఏ పని చేస్తున్నా భగవంతుని, మాస్టర్ ని గుర్తుంచుకో" అని చెప్పారు. **గురు చరిత్ర పారాయణ చేస్తే సార్ కనపడటం అంటే సార్, శ్రీ దత్తాత్రేయుడు అని చెప్పి నమ్ముతున్నా**నని తెలుపుతున్నారు.


శ్రీ సార్ స్మృతిమాత్ర ప్రసన్నులు, స్మృతి రహిత ప్రసన్నులు కూడా అని ఈ లీల తెలుపుతోంది. జి. రవి, తిరుపతి, 2019సం|| ఒక సందర్భంలో అప్పటి పరిస్థితులు మానసికంగా కష్టంగా తోచి మనసులో భగవంతుని అండ ఉండే ఇలా జరుగుతోందా? లేక నా కర్మ వల్ల భగవంతుని అనుగ్రహానికి దూరంగా వెళ్లి పోతున్నానా? అనుకున్నాడు. ఆ రోజు రాత్రి శ్రీ సార్ స్వప్నంలో కనపడి **"కష్టాలు వస్తుంటే భగవంతుని అనుగ్రహం ఉన్నట్లా ? లేనట్లా?"** అని అడిగారు. రవి "కష్టాలు భగవంతుని అనుగ్రహానికి గుర్తు" అన్నాడు. శ్రీ సార్ అదృశ్యం అయ్యారు. ఇలా శ్రీ సార్ తో అనుబంధం గల


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

వారికి శ్రీ సార్ ను ఉద్దేశించి ప్రార్థించినా, లేకున్నా వారికి తగు అనుభవం ఇచ్చి సందేహం తీర్చడం లో వారి దయ, ప్రేమ గుర్తించగలము.


**శ్రీ సార్ లెటర్ ల ద్వారా తన సన్నిధి ప్రసాదించి తగు సమయంలో తగిన ఆదేశం ఇవ్వటం సాయి శివకు శ్రీ సార్ భౌతికంగా ఉన్నప్పుడు బాగా అనుభవం.** 2019 సం||లో  సాయి శివకు వచ్చిన స్వప్న సందేశం శ్రీ సార్ భోధనా దక్షతను, మనను అప్రమత్తులై శుభ్రమార్గంలో నడిపించే రీతిలో ఇప్పటికీ ఏమాత్రం కొదవ లేదని తెలుపుతోంది. సాయి శివ కలలో "ఒక రోజు తను శ్రీ సార్ వద్దకు గొలగమూడి వెళ్ళాడు. సార్ కుర్చీలో కూర్చొని ఉన్నారు. శివను రమ్మని కూర్చోమని చెప్పారు. శివతో ఇంక T.V. చూడవద్దు అని చెప్పి ఒక పుస్తకం తెప్పించి అందులో 'ఇంక T. V చూడను' అని వ్రాయించారు. తరువాత ఒక శ్లోకం కూడా వ్రాయించారు". శివ తనకు అంతగా చూడాలని ఉన్నా, లేకున్నా అప్పుడప్పుడు T.V సీరియల్స్ అవి చూడటం మామూలుగా జరుగుతోంది. శ్రీ సార్ మనం ఆదమరచిన క్షణాలను, లోపాలను గుర్తింప చేసి, తోడుండి ఎప్పటిలానే స్మృతి రహిత ప్రసన్నులుగా సరి చేస్తున్నారని గుర్తించాడు. ఇదివరలో "శ్రీ నాంపల్లిబాబాగారు స్వప్న దర్శనం ఇచ్చినప్పుడు, శివ తనకు ఏ మహాత్ములూ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

భౌతిక దర్శనం ఇవ్వలేదని అనుకుంటే, మరురోజే శ్రీ సార్ లెటర్ లో **"మహాత్ముల స్వప్న దర్శనం, భౌతిక దర్శనంతో సమానమే"** అన్న సందేశంతో లెటర్ రావటం శివకు గుర్తు వచ్చింది.

**శ్రీ సార్ మనకు నియమపాలన చేయించడంలో ఎన్ని మార్గాలు అవలంబిస్తారో** ఈ క్రింది అనుభవం కూడా తెలుపుతోంది.


2019 లో ఒకసారి సాయి సుబ్రహ్మణ్యం అపుడపుడు ఇంటర్నెట్ చూస్తూ సమయం వ్యర్థం అవుతోంది అని "వారం రోజులు ఇంటర్నెట్ జోలికి పోనని" నియమము పెట్టుకున్నాడు. మూడు రోజులు అయ్యాక పాలు మారి మరల ఇంటర్నెట్ లో ఏవో చూడటంతో కాలం వ్యర్థం చేయటమే కాక పెట్టుకున్న నియమం ప్రక్కకు తోసి వేసాడు. పైగా సార్ ఉన్నప్పుడైతే హెచ్చరించేవారు, సార్ సన్నిధి తోనో, అనారోగ్యం పెట్టి అయినా బయట పడవేసే వారు. ఇప్పుడు ఎలా బయట పడేది ? అనుకున్నాడు. మరో రెండు మూడు రోజులలో తనకు కొంత అనారోగ్యం రావటం, ఆ అనారోగ్యం తను పెట్టుకున్న నియమం, ఉల్లంగించడం (శ్రీ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

సార్ కు ఇచ్చిన మాట తప్పటం) వల్లనే నని శ్రీ సార్ గుర్తింపు కలుగ చేసారు. శ్రీ సార్ కు సాయి క్షమాపణ చెప్పుకున్నాక మరల రెండు, మూడు రోజులలో ఆరోగ్యం చేకూరింది. **సార్ భౌతికంగా ఉండగా తనను నియమ పాలన చేయించుటకు మొండి ఎద్దుల సేద్యం ఉదాహరణ చెబుతూ అవసరమైన సమయాలలో అలానే చేయించేవారు. ఇప్పటికి అంత స్పష్టంగా నడిపిస్తూ మనలను ఉద్ధరిస్తున్న సార్ కు హృదయ పూర్వక కృతజ్ఞతలు.**

సార్ అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ మన వెన్నంటే ఉన్నారని, మన తప్పులు సరిదిద్దుతూ ఉంటారని తెలిపే ఈ మధ్యనే జరిగిన ఒక సంఘటన. 2018 ఫిబ్రవరి లో నగేష్ కొన్ని సార్ వ్రాసిన లెటర్స్ 3 పేజీలు శ్రీ రామకృష్ణ బట్టుకి ఇచ్చి టైపు చేసిపెట్టమన్నాడు. అతను ఒప్పుకుని చెప్పిన తేది తర్వాత కూడా ఆ పని పూర్తి చేయలేదు. ఆ రోజు రాత్రి కలలో అతని మీసం సగం తీసేసినట్లున్న అతని ముఖం అద్దంలో రెండు సార్లు చూపించారు. దాంతో సార్ చేసిన హెచ్చరిక అర్ధమై, మరురోజు వెంటనే శ్రీ రామకృష్ణ బట్టు ఆ టైపింగ్ పని పూర్తి చేసి పంపించాడు.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి


బట్టు వాళ్ళ పాపకు 4 సంవత్సరాలు. అన్నం తిన్న తర్వాత ఐస్ క్రీం తినటం అలవాటు. ఐస్ క్రీం ఇవ్వకపోతే ఏడుస్తుంది, విసిగిస్తుంది. ఒకరోజు రాత్రి బట్టు, వాళ్ళ పాప బయట నుండి ఐస్ క్రీం తీసుకు వచ్చారు. అన్నం తిన్న తర్వాత ఐస్ క్రీం తినాలని ఆలోచన. ఇంటికి రాగానే refrigerator లో పెట్టారు. బట్టు భార్య బట్టుతో 'ఎందుకు తీసుకు వచ్చారు. దానికి జలుబు చేస్తుంది' అని చెప్పేసరికి బట్టు 'ఎందుకు తీసుకు వచ్చాము, పిల్లకి ఏమైనా అయితే బాగుండదు కదా' అని అనుకుంటూ సార్ ని మనస్సులో తలచుకుంటూ 'సార్! మీరు సర్వజ్ఞులు, సర్వవ్యాపకులు. మేము చేసే ప్రతి పని చూస్తున్నారు కదా అలా అయితే పిల్ల ఐస్ క్రీం అడగకుండా మరిపించ గలరా?' అని అనుకుంటూ, అయినా ఇంత చిన్న విషయాలు సార్ కి చెప్పకూడదు అనుకున్నాడు. అన్నం తిన్న తర్వాత refrigerator ముందరే కూర్చుని తినే పిల్ల ఆటల్లో పడి ఐస్ క్రీం విషయం మరిచిపోయింది. ఆ చిన్న సంఘటనతో **సార్ నిరంతరం మనం చేస్తున్న పనులు, ప్రార్థనలు చూస్తూ మనకు శ్రేయస్కరమైనది చేస్తున్నారనే నమ్మకం దృఢపడింది.**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

శ్రీ రామకృష్ణ బట్టు దాదాపు 6 సంవత్సరముల నుండి సినిమా థియేటర్ కి వెళ్ళలేదు. 2019 లో వాళ్ళ అమ్మగారు చెన్నైలో ఉంటే, ఆమెకు మనోరంజకంగా ఉంటుంది కదా సినిమాకి తీసుకు వెళ్ళదామనుకున్నాడు. అందుకని పర్మిషన్ కోసం అమ్మగారికి (సార్ ధర్మపత్ని) చెపితే వెంటనే అమ్మగారు “ఈయన మమ్మల్ని సినిమా థియేటర్ లో దించి సినిమా అయిన తర్వాత వచ్చి తీసుకు వచ్చేవారు” అని చెప్పారు. బట్టు పర్మిషన్ రాలేదని కొంచెం బాధ పడ్డాడు. కొన్ని వారాల తర్వాత మే 2019లో సార్ దగ్గర చీట్లు పెడితే సార్ సినిమాకు వెళ్ళవద్దని చెప్పారు. బట్టుకు సినిమా థియేటర్ కు వెళ్లకూడదని పట్టుదల పెరిగింది. పైగా అమ్మగారి మాట, సార్ మాట ఒక్కటే అని విశ్వాసం దృడపడింది.


అంతేగాకుండా చీట్లు పెట్టిన రోజు రామకృష్ణ బట్టు సార్ తో మనస్సులో మాట్లాడుతూ సార్ మీరు చెప్పినట్లు సినిమాకి వెళ్ళలేదు కదా! మరి నాకు ప్రమోషన్ ఇస్తారా? అని అడిగాడు. తర్వాత దాని గురించి అతను మర్చిపోయాడు. రెండు నెలల తర్వాత ఆగస్టు మొదటి వారంలో రామకృష్ణ బట్టుకు ఆఫీసులో ప్రమోషన్ వచ్చింది. ఆఫీసులో చాలా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

కాంపిటీషన్ ఉంది, కానీ రామకృష్ణ బట్టుకు ప్రమోషన్ రావడం సార్ కృపగా భావిస్తున్నాడు. రామకృష్ణ బట్టు మనసులో అనుకున్న దానికి సార్ విని దానికి తగ్గట్లు స్పందించి ఆయన కృప వహిస్తున్నారు.

ఆగస్ట్ 4 వ తేదిన (2019) ఆదివారం ఉదయం సత్సంగంలో రామకృష్ణ బట్టు తన ప్రమోషన్ గురించి చెప్పినప్పుడు హైమవతికి (హైదరాబాద్) ఒక అనుమానం వచ్చింది. అది ఏమిటంటే 'సార్! మీరు నన్ను కూడా చూస్తున్నారా?' అని. సత్సంగం అయిన తర్వాత హైమవతి ఓ గంట సేపు పడుకున్నది. అప్పుడు కలలో, "సార్ మంచం మీద కూర్చున్నారు. హైమవతి సార్ దగ్గరికి వెళ్లింది. సారు ఆమెను ఒక చిన్న పిల్లని తీసుకుని ముద్దు పెట్టుకున్నట్లు ఆమె చుట్టూ చేయి వేసి ప్రోత్సహించినట్లు తట్టి ముందరకి వచ్చి ఆమె బుగ్గ మీద రెండుసార్లు ముద్దు పెట్టారు". దానితో సార్ ఆమెను కూడా గమనిస్తున్నారని తెలుసుకుని ఆనందపడింది. ఆమె అనుకోగానే సార్ స్వప్నదర్శనం ఇవ్వటం కేవలం ఆయన కృప.


**గురుభక్తి లో స్థిరమైన శ్రీ సార్ పొందిన స్థితిని ప్రకటం చేసే అరుదైన సంఘటన: శ్రీ సార్ మృత్యువు పై ఘన విజయం**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


శ్రీ వెంకయ్య స్వామి సన్నిధిలో 40 రోజులు గడపాలి అనుకొని శ్రీ భరద్వాజ మాష్టారి ప్రత్యక్ష భక్తులైన శ్రీ చింతా లక్ష్మి నారాయణ గారు (హైదరాబాద్), వారి ధర్మ పత్ని శ్రీమతి చింతా లక్ష్మి గార్లు గొలగమూడిలో సార్ సమాధి మందిరం దగ్గరలో 2018 డిసెంబర్ చివరి వారం నుండి ఉంటున్నారు. చింతా లక్ష్మి గారు శ్రీ సార్ సమాధిని రోజూ దర్శించుకోవటం, సమాధికి ప్రదక్షిణలు చేయటం వారి నిత్య విధిలో భాగంగా ఈ 40 రోజులు చేస్తున్నారు. శ్రీ సార్ గురుపాదుకా (సామూహిక) పూజ డిసెంబర్ 30 వ తేదిన చేసుకోవటంలో కూడా వారు పాలు పంచుకొన్నారు. ఆ పూజలో సార్ పాదుకలకు, సార్ భౌతికంగా ఉన్నప్పుడు ధరించిన రబ్బరు చెప్పులకు కూడా పూజ చేయటం శ్రీమతి చింతా లక్ష్మిగారు చూచి, వారికి సార్ తో గల చనువు వల్ల, శ్రీ భరద్వాజ మాస్టారిని వారు సేవించుకొనేటప్పుడు సార్ కూడా వారి సహ భక్తులుగా, గురు బంధువులుగా గల పరిచయం వల్ల వీళ్ళకు పిచ్చా! ఏమిటి? రబ్బరు చెప్పులు తెచ్చి సమాధి మీద పెట్టారు అనుకున్నారు. వారికి శ్రీ సార్ పై కూడా గల గౌరవం, గురుభావంతో ప్రదక్షిణలు రోజూ చేస్తున్నారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

2019 జనవరి8 వ తారీఖున (మంగళవారం) వారు ప్రదక్షిణ చేస్తుంటే ఉన్నట్టుండి శ్రీ సార్ వారి ఇంటి వైపు నుండి సమాధి వద్దకు వస్తూ బావి దగ్గర నిలుచుని భౌతికంగా మధ్యాహ్నం అప్పుడు కనబడ్డారు. మరల తొంగి చూసినా సార్ భౌతికంగా వస్తున్నారు. అంతలోనే మరో సెకనులో అదృశ్యమైనారు. ఏదో నా భ్రమ ఏమో అని ఆ రోజు ఎవరికీ చెప్పలేదు.

మరల 2019 జనవరి 10 వ తారీకు(గురువారం) రోజు స్పష్టంగా భౌతిక దర్శనం ప్రసాదించారు. మరల ఒక సెకను కనపడి తరువాత అదృశ్యమైనారు. **ఈ రీతి శ్రీ సత్-చిత్-ఆనంద స్వరుపులైన శ్రీ సార్ దయతో వారి నిజతత్వాన్ని ఎరుకపరిచారు.**


పరంధామయ్యగారు సార్ సమాధి మందిరంలో పూజారిగా ఉంటున్న రోజులలో ఒకరోజు సాయంత్రం శ్రీ వెంకయ్యస్వామి భజన మందిరంలో భజన చేస్తున్నాడు. సార్ భజన మందిరం ద్వారం దగ్గర పరంధామయ్యకు కనబడ్డారు. వెంబడే సాయం ఆరతి 6:15 PM కి ఉంది కదా, మర్చిపోయనే సార్ గుర్తు చేసారు అని పరంధామయ్య సార్ సమాధి వద్దకు వచ్చి సాయం ఆరతి ఇచ్చాడు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

సూళ్ళూరుపేట వాస్తవ్యులు మదన్ కుమార్ కి, మహనీయులు గురించి, దైవం గురించి శ్రీ భరద్వాజ మాస్టర్ గారి రచనలు, శ్రీ సుబ్బరామయ్య మాస్టర్ గారి రచనలు చదివాక భగవంతుడు అంటే అప్పటి వరకు ఉన్న అపోహలు కొంచెం తొలిగాయి. **భగవంతుడు మనకు సర్వకాల సర్వావస్థలయందు తోడు ఉండి మనకు ఏది మంచో అదే చేస్తారు అనే భావం నిదానంగా దృఢ పడసాగింది.**


ఒకసారి మదన్ కి తన బంధువులతో ఆర్థిక లావాదేవీల విషయంలో ఏవో మనస్పర్ధలు వచ్చాయి. ఈయన కుటుంబ సభ్యులు తాడో పేడో తేల్చుకుందాం అంటారు. కానీ ఇతను కల్పించుకొని "ప్రతిదానికి అలా అనడం సబబు కాదు, నేను వెళ్లి మాట్లాడుతాను సమస్యను సామరస్యంగా పరిష్కరించుకుందాం" అని చెప్పాడు. ఇతను చెప్పినట్లే తన బంధువులతో (అప్పటివరకు గత కొంతకాలంగా వారి కుటుంబ సభ్యులతో సఖ్యతగా లేనివారితో) సామరస్యంగా మాట్లాడి వచ్చాడు. మూడు నెలలు గడిచినా ఫలితం లేదు. ఈయన కుటుంబంలో ఇతన్ని నిందించడం మొదలుపెట్టారు, అదేమంటే వీరి మంచితనాన్ని అవతలి వారు చేతకానితనంగా తీసుకుంటున్నారు, అంతా ఇతని వల్లే అని.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అప్పుడు సార్ కి అతను బాధతో తన పరిస్థితిని ఇలా చెప్పుకున్నాడు. "వెంకయ్య స్వామి వారు, మీరు నా జీవితంలోకి వచ్చాక నా ఆలోచనా విధానం మారిపోయింది (అంతకుముందు చాలా ఆవేశం, ఎలాగైనా మాట నెగ్గించుకోవాలి అనే గుణాలు ఎక్కువగా ఉండేవి). మా వాళ్లు నాతో పాటు, నేను నమ్మే మిమ్మల్ని కూడా సరిగ్గా అర్థం చేసుకోలేకపోతున్నారు. ఎలాగైనా మీరే మీ సర్వసమర్ధత్వాన్ని నిరూపించుకోవాలి" అని ప్రార్థించాడు


ఈ విషయంలో చాలా చిత్రంగా శ్రీ సుబ్బరామయ్య మాస్టర్ గారు తమ సర్వసమర్ధతను, "నన్ను నమ్మిన వారి కోసం ఏమైనా చేయగలను" అని నిరూపించారు. అవతలి వారి హృదయాలను ఎలా ప్రేరేపించారో ఏమోగాని ఊహకందని విధంగా వారు పాత పగలు, పట్టింపులు అన్నీ మరిచిపోయి, ఇతని కుటుంబంతో చక్కగా కలిసిపోయి, వీళ్ళకు ఇవ్వవలసిన డబ్బులు కూడా ఇచ్చారు. కానీ ఈ జటిల సమస్య అంత త్వరగా పరిష్కారం అవుతుందని తను కలలో కూడా ఊహించలేదు, ఎందుకంటే వారి కుటుంబాల మధ్య మనస్పర్ధలు అంతగా పెరిగిపోయాయి.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అప్పటి నుంచి వీరి కుటుంబంలో కూడా శ్రీ స్వామి వారి మీద, శ్రీ సుబ్బరామయ్య మాస్టర్ గారి మీద నమ్మకం బలపడింది.

---



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి



సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు